


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**Voice of the leader**

సింహాద్రి అప్పన్న చందనోత్సవంలో భక్తుల ఇబ్బందులు బాధ కలిగించాయి. ప్రభుత్వం బాధ్యతా రాహిత్యంతోనే అప్పన్న భక్తులకు ఇంత కష్టం. దశాబ్దాలుగా లేని ఇబ్బందులు,రాని సమస్యలు పవిత్ర పుణ్యక్షేత్రాల్లో ఇప్పుడే ఎందుకు వస్తున్నాయి? దేవస్థానాలను వివాద కేంద్రాలుగా మార్చడం తప్పు.. మీరేం చేస్తున్నారు?

FIRST TELUGU MULTIMEDIA E-PAPER

## పట్టణాలకు దీటుగా పల్లెలు అభివృద్ధి చేస్తాం


### నారా లోకేష్ వెల్లడి

ప్రణాళికాబద్ధంగా మౌలిక సదుపాయాల అభివృద్ధి
సచివాలయాలను పంచాయితీలకు అనుసంధానం
వాటర్ గ్రిడ్ ఏర్పాటు ద్వారా నీటి కష్టాలకు స్వస్తి
నిధులను నేరుగా పంచాయితీ అకౌంట్లకే జమ
నదుల అనుసంధానంతో సాగునీటి సమస్యకు చెక్
పల్లెప్రగతి కోసం మీ లోకేష్ కార్యక్రమంలో
లోకేష్ స్పష్టీకరణ



రాష్ట్రంలోటిడిపి అధికారంలోకి వచ్చాక వాటర్ గ్రిడ్ ఏర్పాటు ద్వారా గ్రామాల్లో రోజంతా తాగునీరు అందిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రకటించారు. జాతీయ పంచాయితీరాజ్ దినోత్సవం సందర్భంగా ఆదోని నియోజకవర్గం తుంబళం క్రాస్ వద్ద పంచాయితీరాజ్ ప్రతినిధులతో నిర్వహించిన పల్లెప్రగతి కోసం 1లో

## ఏపీలో వైసీపీకి ముచ్చెమటలు



చంద్రబాబు, లోకేష్ పర్యటనల్లో జనప్రభంజనం
సెల్ఫీ ఛాలెంజ్ లకు జవాబు చెప్పలేక చేతులెత్తేసిన వైసీపీ
మండుటెండల్లో నూ ఊపిరి సలుపని పర్యటన
అధికార పార్టీ నాయకుల్లో పెరుగుతున్న అసహనం
నేటి నుంచి 3 రోజులపాటు ఉమ్మడి గుంటూరు జిల్లాలో
చంద్రబాబు పర్యటన

తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు మండుటెండల్లో సైతం ఊపిరి సలుపని పర్యటనలు చేస్తున్నారు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్య క్రమంలో భాగంగా ప్రతి వారం మూడురోజుల పాటు నియోజకవర్గాలలో పర్యటిస్తూ శ్రేణులలో ఉత్తేజం నింపుతున్నారు. పర్యటన ముగిసిన అనంతరం రాత్రి బస సైతం అదే నియోజకవర్గంలో చేస్తున్నారు. ఆ జిల్లాలోని నాయకులు అందరితో సమీక్ష నిర్వహించి దిశానిర్దేశం చేస్తున్నారు. ఇప్పటికే తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పేరుతో జరుపుతున్న పాదయాత్ర ప్రభం జనం సృష్టిస్తోంది. అధికార పార్టీ నాయకుల అవినీతిని ఎండగడుతూ, టిడిపి హయాంలో జరిగిన అభివృద్ధిని కళ్లెదుటే సాక్షాత్కరింప చేస్తూ విసురుతున్న



సెల్ఫీ ఛాలెంజ్ లకు స్పందించ లేక అధికార పార్టీ నాయకులు చేతులెత్తేశారు. ఇదే తరుణంలో చంద్ర బాబు జరుపుతున్న పర్యటనలు రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తు న్నాయి. దీంతో చంద్ర బాబు. లోకేష్ పర్యటనలను అడ్డుకునేందుకు అధికార పార్టీ నాయకులు కొందరు విఫలయత్నం చేస్తున్నారు. బాధ్యతాయుత స్థానాలలో వున్న నాయకులే 2లో




ఏం మంత్రిరా నాయనా, చొక్కా పేంటు విప్పి సవాలు చేస్తున్నాడు, ఫైలు బాలేదని మామూలుగా చెప్పిచావొచ్చుగా!

## దళిత ద్రోహి జగన్‌రెడ్డి, దళిత బాంధవుడు - పేదల పెన్నిధి చంద్రన్న

### టిడిపి కేంద్రకార్యాలయంలో పుస్తకావిష్కరణ

ప్రతి దళితుడు ఈ పుస్తకం చదవాలి
జగన్‌ను, ప్రభుత్వాన్ని నిలదీయాలి
దళిత గృహాలన్నింటికి పుస్తకం పంపిణీ
జగన్ పతనానికి నాంది పలుకుతాం
టిడిపి దళిత నాయకుల శపథం



దళితద్రోహి జగన్ రెడ్డి, దళితబాంధవుడు , పేదలపెన్నిధి చంద్రన్న' పుస్తకాన్ని ప్రతిదళితుడు చదివి. జగన్ ను, రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీయాలని తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు దళిత నాయకులు పిలుపునిచ్చారు. టిడిపి కేంద్ర కార్యాలయంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో పలువురు దళిత నాయకులు పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ పుస్తకాన్ని IVలో

చైతన్యరథం

# పట్టణాలకు దీటుగా పల్లెలు అభివృద్ధి చేస్తాం

(మొదటిపేజీ తరువాయి)

మీ లోకేష్ కార్యక్రమంలో యువనేత గ్రామీణాభివృద్ధిపై తెలుగుదేశం పార్టీ విధానాన్ని సాక్షాత్కరించారు. కార్యక్రమానికి రాష్ట్ర సర్పంచ్ ల సంఘం అధ్యక్షురాలు వానపల్లి లక్ష్మీ ముత్యాలరావు సంధానకర్తగా వ్యవహరించారు. యువనేత మాట్లాడుతూ పట్టణాలకు దీటుగా పల్లెలను అభివృద్ధి చేస్తామని. ప్రణాళికాబద్ధంగా గ్రామాల్లో మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేస్తామని చెప్పారు. సచివాలయాలు. వాలంటీర్ వ్యవస్థను పంచాయితీలతో అనుసంధానం చేస్తామని తెలిపారు. సర్పంచ్ లకు గౌరవ వేతనంతోపాటు గౌరవం కూడా పెంచేలా చర్యలు తీసుకుంటామన్నారు. కేంద్రం నుంచి



వచ్చే నిధులను నేరుగా పంచాయితీలకే జమచేస్తాం. టీడీపీ పాలనలో ఎన్జీఓలతో కలిసి స్మార్ట్ వార్డు, స్మార్ట్ విలేజీలను చేపట్టాం. దాన్ని మరింత అధికంగా చేయాల్సి ఉంది. కేంద్రం సీఎస్ఆర్ నిధులను ఖర్చుపెట్టాలని చెబుతోంది. ఎన్ఆర్ఐ, ఎన్జీఓ, పారిశ్రామికవేత్తల సహకారంతో వీటిన్నింటినీ వాడుకుని గ్రామాలను అభివృద్ధి చేస్తాం. నదుల అనుసంధానం ద్వారా తాగు, సాగునీటి సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు. రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన సర్పంచ్ లు సందేహాలకు యువనేత స్పష్టమైన సమాధానాలిచ్చారు.

**సంధానకర్త లక్ష్మీ ముత్యాలరావు అడిగిన ప్రశ్నలకు యువనేత సమాధానాలు:**

**ప్రశ్న:** గ్రామాల సమస్యలను మీరు ఏవిధంగా పరిష్కరిస్తారు?

**లోకేష్:** పల్లెటూరుకు సేవ చేస్తే పరమాత్ముడికి సేవచేసినట్లే. నేను 24నెలలు పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా పనిచేశా. 35లక్షల వీధిదీపాలు. 25వేల కిలోమీటర్ల సీసీ రోడ్లు, మోడల్ విలేజీలు, పాఠశాలలకు ప్రహరీలు. సంపద తయారీ కేంద్రాలు. ఎన్టీఆర్ సుజల స్రవంతి, ఎన్టీఆర్ జలధార వంటి అనేక కార్యక్రమాలు నిర్వహించాం. కానీ నేడు సర్పంచులకు కనీస గౌరవం లేదు. నిధులు, విధులు లేకుండా సర్పంచులు ఉన్నారు. నేను మంత్రిగా ఉన్నప్పుడు ఏమైనా పనులు చేశామో, అవి తప్ప కొత్తగా జరిగిన పనులేవీ జరగలేదు. మేం అధికారంలోకి వచ్చాక గ్రామాలను అభివృద్ధి చేస్తాం. గ్రామాలను పట్టణాలకు దీటుగా మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తాం. ఫైబర్ గ్రిడ్ ను మళ్లీ పునరుజ్జీవింపజేసి ఇంటింటికీ ఇంటర్నెట్ సదుపాయం వచ్చేలా చేస్తాం.

**ప్రశ్న:** రాష్ట్రాభివృద్ధిలో పంచాయతీల పాత్రపై టిడిపి విధానం ఎలా ఉంటుంది?

**లోకేష్:** సమగ్ర గ్రామీణాభివృద్ధి జరిగితేనే రాష్ట్రం అభివృద్ధి జరుగుతుంది. మున్సిపాలిటీలు. పంచాయతీలకు మధ్య మేజర్ పంచాయతీలు ఉన్నాయి. వీటిని వివిధ రాష్ట్రాల్లో ఎలా అభివృద్ధి చేస్తున్నారో మేం పరిశీలిస్తున్నాం. అధికారంలోకి వచ్చాక మేజర్ పంచాయతీలపై ప్రత్యే శ్రద్ధ పెడతాం. గతంలో చిన్నపంచాయితీల్లో 10శాతం పంచాయతీ నిధులు ఖర్చు పెడితే, 90శాతం ప్రభుత్వం ఇచ్చేలా చర్యలు తీసుకున్నాం. కొన్ని పంచాయతీలకు 30:70నిష్పత్తి, 50:50 నిష్పత్తిలో నిధులిచ్చాం.



పంచాయతీలను అభివృద్ధి చేశాం.

**ప్రశ్న:** నేడు సైకో పాలనలో పంచాయతీలు నిర్వీర్యం అవుతున్నాయి. వాటిని ఎలా కాపాడతారు?

**లోకేష్:** మేం అధికారంలో ఉండగా సర్పంచులతో పనులు చేయించాం. అభివృద్ధి పనులు పెండింగ్ ఉంటే సర్పంచులపై ఒత్తిడి తెచ్చి పనులు చేయించాం. నేను మంత్రిగా ఉన్నప్పుడు 102 అవార్డులు వస్తే 82 రాష్ట్రప్రభుత్వానికి వచ్చాయి. జగన్ పాలనలో ఒక్క అవార్డు



కూడా ఏపీకి రాలేదు. వైసీపీ అధికంగా పంచాయతీలు గెలిచింది. కానీ వైసీపీ సర్పంచులే ప్రభుత్వ బాధితులుగా మారారు. మేం అధికారంలోకి వచ్చాక గతంలో పంచాయతీలకు ఎలా నిధులు ఇచ్చామో అలాగే ఇచ్చి పనులు చేపిస్తాం. నేడు వాలంటీర్లు, గ్రామ సచివాలయాలు. సర్పంచులు, ఎమ్మెల్యేలు అందరూ కలిసి పనిచేస్తేనే సమగ్ర అభివృద్ధి జరుగుతుంది. కానీ వైసీపీ పాలనలో సర్పంచులకు పని లేకుండా చేస్తున్నారు. ఎమ్మెల్యేలు దోపిడీ పనుల్లో మునిగారు తప్ప, గ్రామాల అభివృద్ధిపై దృష్టి లేదు.

**ప్రశ్న:** గ్రామీణాభివృద్ధి మంత్రిగా ఏమైనా పనులు చేయలేదని బాధపడుతున్నారా?

**లోకేష్:** నేను హైదరాబాద్ వాతావరణంలో పెరిగాను. కానీ నేను మంత్రిగా వచ్చినప్పుడు రాయలసీమ పల్లెలను చూస్తే బాధగా అనిపించింది. గ్రామాలను అభివృద్ధి చేయాలని సంకల్పించాను. కానీ ఇంటింటికీ నీటి కుళాయి. భూగర్భ డ్రైనేజీ పనులు చేయలేకపోయాను. ఈ రెండూ పల్లెలకు చేసి ఉంటే నేడు ప్రజలకు ఇబ్బందులు ఉండేవి కాదు. మేం అధికారంలోకి వచ్చాక ఈ రెండు పనులూ చేస్తాం.

**సర్పంచ్ ల ప్రశ్నలకు లోకేష్ సమాధానాలు:**

**హెలీనా, రాజోలు:** సర్పంచి అయ్యి రెండున్నరేళ్లు. మాకు విధులు. నిధులు లేవు. అనేక ఉద్యమాలు చేశాం. ప్రభుత్వంలో చలనం లేదు. మీరు అధికారంలోకి వస్తే సర్పంచులు పడే ఇబ్బందులను ఎలా పరిష్కరిస్తారు?

**లోకేష్:** రానున్న ఎన్నికల్లో అధికారంలోకి వచ్చేది తెలుగుదేశమే. వైసీపీ పాలనలో అన్ని వర్గాలు, చివరకు సర్పంచులతో సహా బాధితులుగా మారారు. సర్పంచులకు రాజ్యాంగం కొన్ని హక్కులు కల్పించింది. వాటిని వైసీపీ ప్రభుత్వం కాల రాస్తోంది. సర్పంచులకు విధులు. నిధులు లేకుండా ఏడిపిస్తోంది. పంచాయతీ ఖాతాలన్నీ ఖాళీ చేసింది. సర్పంచులను గెలిపించిన ప్రజలు అభివృద్ధి కార్యక్రమాలు చేయాలని ఒత్తిడి చేస్తున్నారు. ప్రభుత్వం నుండి సహాయ,సహకారాలు అందకపోవడంతో సర్పంచులు రోడ్డుమీదకు వచ్చే పరిస్థితులు లేవు. సర్పంచులు తమ సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితులున్నాయి. పంచాయతీ ఖాతాలకే మేం నిధులు ఇస్తాం. సర్పంచులకు విధి,విధానాలు వెల్లడిస్తాం. గ్రామీణాభివృద్ధికి పెద్దపీట వేస్తాం. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని చంద్రబాబు అమలు చేస్తారు.

**పగడాల రమేష్, వైసీపీ సర్పంచ్, సింగనపల్లి గ్రామం, ప్రకాశం జిల్లా:** సర్పంచులకు మీరు అధికారంలోకి వచ్చాక ఏం న్యాయం చేస్తారు? వైసీపీ సర్పంచులను ఆదుకుంటారా? సర్పంచులు 75శాతం పేదవాళ్లే ఉన్నారు. పంచాయతీల అభివృద్ధి మీరు ప్రత్యేకంగా ఎటువంటి చర్యలు తీసుకుంటారు? రైతులను ఏ విధంగా మీరు ఆదుకుంటారు? విత్తనాలు, ఎరువులు కల్తీగా మారాయి. వాటిని మీరు ఎలా అరికడతారు? టీడీపీ పాలనలో వార్డు మెంబరుకు ఉన్న గౌరవం వైసీపీ పాలనలో సర్పంచులకు లేదు.

**లోకేష్:** మీడియా ఎదుటే వైసీపీ దుష్టపాలనను నిరసిస్తూ మీరు చెప్పులతో కొట్టుకున్నారు. నేనొక జత చెప్పులు ఇస్తా, ఈ ప్రభుత్వాన్ని కూడా మీరు చెప్పులతో కొట్టాలి. వైసీపీ పాలనలో సర్పంచుల వ్యవస్థ నిర్వీర్యమైంది. టీడీపీ పాలనలో సర్పంచులకు గౌరవ వేతనాలను పెంచలేదు. కానీ పనులు చేయడానికి మేం నిధులిచ్చి సర్పంచుల గౌరవాన్ని నిలబెట్టాం. మేం అధికారంలోకి వచ్చాక పార్టీలతో సంబంధం లేకుండా, గ్రామీణాభివృద్ధికి పాటుపడే సర్పంచులను ప్రోత్సహిస్తాం. తాగునీటి సమస్యలు రాష్ట్రంలో అధికంగా ఉన్నాయి. బోర్లు కొన్ని పాడైపోతున్నాయి. కొత్త బోర్లు వేయాల్సివస్తోంది. మేం అధికారంలోకి వచ్చాక 25సంవత్సరాల దామాషాను చూసుకుని పంచాయతీలకు సమ్మర్ స్టోరేజీ ట్యాంకులను ఏర్పాటు చేసి ఇంటింటికీ కుళాయిల ద్వారా నీరు అందిస్తాం. చెక్ పవర్ ను సర్పంచులకు ఉండేలా చర్యలు తీసుకుంటాం. గౌరవవేతనం, సర్పంచులకు గౌరవాన్ని పెంచుతాం. సాగునీటి ప్రాజెక్టులను యుద్ధప్రాతిపదికన పూర్తిచేస్తాం.



చైతన్యరథం

# పట్టణాలకు దీటుగా పల్లెలు అభివృద్ధి చేస్తాం

( I తరువాయి)

వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాలను అభివృద్ధి చేస్తాం.

**తిమోతీ, జనసేన సర్పంచ్, కృష్ణాజిల్లా:** వైసీపీ ప్రభుత్వం పంచాయతీలకు ఇచ్చిన నిధులను లాక్కుంది. నాకు ఉన్న పరిశ్రమను వదిలేసి గ్రామానికి ఏదైనా చేద్దాం అని సర్పంచ్ అయ్యాను. సర్పంచుల సమస్యలపై పోరాటాలు సరైన రీతిలో జరగలేదు. వలంటీర్లు, మాపై ఓడిపోయిన వైసీపీ వాళ్లు మా విధులను లాక్కున్నారు. రాజకీయాలపై విరక్తి వస్తోంది. మీరు మమ్మల్ని ఎలా ఆదుకుంటారు?

**లోకేష్:** రాజకీయాలపై ఏ ఒక్కరికీ విరక్తి రాకూడదు. నాపై 20కేసులు పెట్టినా నేను విసుగుచెందలేదు. మనం నమ్ముకున్న సిద్ధాంతాలకు కట్టుబడి పోరాడాలి. కష్టకాలంలో పోరాడితేనే మన రాటు తేలతాం. కలిసికట్టుగా పోరాడాలి, సమస్యల్ని పరిష్కరించుకోవాలి. వలంటీర్లు, సచివాలయ వ్యవస్థ కూడా తాము తీసుకుంటున్న వేతనాలు ప్రజలు కట్టే పన్నుల నుండి తీసుకుంటున్నారని తెలుసుకోవాలి. వాళ్లు రాజకీయాలకు అతీతంగా పనిచేయాలి. నేడు స్టిక్కర్లు అతికించే కార్యక్రమంలో వలంటీర్లు పాల్గొంటున్నారు. పార్టీ కార్యకర్తల్లా వలంటీర్లు వ్యవహరిస్తే వ్యవస్థను ఉల్లంఘించినట్లే. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే పంచాయతీలను మేం గతంలో ఎలా ప్రోత్సహించామో, అభివృద్ధి చేశామో రాజకీయాలకు, పార్టీలకు అతీంగా అభివృద్ధి చేస్తాం.

**లెనిన్ బాబు, సీపీఐ సర్పంచ్, కరారిగుంట, పత్తికొడ నియోజకవర్గం:** సచివాలయాల్లో సర్పంచులకు ప్రథమ పౌరునిగా గౌరవం దక్కడం లేదు. మమ్మల్ని ఏ కార్యక్రమంలోనూ కలుపుకోవడం లేదు. మీరు అధికారంలోకి వచ్చాక సచివాలయ వ్యవస్థను కొనసాగిస్తారా? లేదా? గత పాలనలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమాన నిధులు ఇచ్చి గ్రామాలను అభివృద్ధి చేస్తారా? జగన్ మాదిరి నిధులు దారిమళ్లిస్తారా? గ్రామీణాభివృద్ధికి మీ వద్ద సమగ్ర ప్రణాళిక ఉందా?

**లోకేష్:** ఎమ్మెల్యే, సర్పంచ్, ఎంపీటీసీ, గ్రామ,వార్డు సచివాలయ వ్యవస్థ, వలంటీర్లు సమన్వయంతో పనిచేస్తేనే గ్రామీణాభివృద్ధి సాధ్యం. సచివాలయ వ్యవస్థను మేం రద్దు చేయడం లేదు. వలంటీర్లు పార్టీ కార్యకర్తల్లా పనిచేస్తున్నారు. అది ఉండకూడదు. పంచాయతీల నిధులను సంక్షేమ పథకాల కోసం మళ్లించుకుంటున్నామని వైసీపీ చెబుతోంది. కానీ మేం సంక్షేమ పథకాలు అమలు చేసి కూడా పంచాయతీ నిధులు ఒక్క రూపాయి కూడా తీసుకోలేదు. 16,918 పంచాయతీలను నేను మంత్రిగా ఉన్నప్పుడు గ్రేడింగ్ చేసి అవసరం మేరకు నిధులు ఇచ్చాం. ఉపాధిహామీ పథకానికి 36పనులను అనుసంధానం చేసి మేం నిధులు ఇచ్చాం. నీటి సదుపాయం కోసం కేంద్ర,రాష్ట్ర నిధులను సగం సగం ఇచ్చి యుద్ధప్రాతిపదికన పనులు చేయించాం. అన్ని గ్రామాలను గ్రేడ్ల వారీగా విభజించి, అవసరమైన నిధులు కేటాయించి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులను అందిస్తాం.

**రామకృష్ణనాయుడు, ఆముదాలవలస, శ్రీకాకుళం జిల్లా:** వైసీపీ పాలనలో మహాత్మాగాంధీ కలలు కన్న గ్రామీణ వ్యవస్థ నాశనమైంది. మీరు అధికారంలోకి వచ్చాక గ్రామాలకు పూర్వవైభవాన్ని తీసుకువస్తారా? పంచాయతీ నిధుల కోసం నేను పోరాడినందుకు 12కేసులు పెట్టారు. వీటిలో రేప్ కేసు కూడా ఉంది. మా నిధులు, విధులు కోసం మీరు కూడా పోరాడతారా?

**లోకేష్:** రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయంపై నేను పాదయాత్ర చేస్తున్నాను. మనమంతా ఒకసారి చర్చించి మీతో కలిసి పోరాడటానికి నిర్ణయం తీసుకుందాం. టీడీపీ పాలనలో వీధి దీపాల సమస్యల్ని కూడా డ్యాష్ బోర్డులో పెట్టి సమస్యలు పరిష్కరించాం. నేడు వీధి దీపాలు వేసే దిక్కులేదు. మేం అధికారంలోకి వచ్చాక మీ సమస్యల్ని పరిష్కరిస్తాం.

**రాధిక, మంత్రాలయం, హనుమాపురం ఎంపీటీసి:** ఎంపీటీసీలు, జెడ్పీటీసీలకు నిధులు లేవు. మీరు వచ్చాక ఇస్తారా?

**లోకేష్:** మేం అధికారంలోకి వచ్చాక ఎంపీటీసీ, జెడ్పీటీసీలకు నిధులు కేటాయిస్తాం. మేం అధికారంలో ఉండగా చెత్తనుండి సంపద తయారీ కేంద్రాలను



నిర్మించాం. కానీ నేడు అవి తాగుబోతుల అడ్డాలుగా మారాయి. వైసీపీ చేపట్టిన తడిచెత్త, పొడిచెత్త కార్యక్రమం అట్టర్ ఫ్లాప్ అయ్యింది. స్వచ్ఛ భారత్ మిషన్-2 కింద కేంద్రం నిధులు కేటాయించింది. కానీ రాష్ట్ర ప్రభుత్వం నిధులను సరిగా వినియోగించడం లేదు. అందుకే గ్రీన్ అంబాసిడర్లకు జీతాలు రావడం లేదు. మేం అధికారంలోకి వచ్చాక ఈ వ్యవస్థను మంచిగా నిర్వహిస్తాం. స్వచ్ఛభారత్ అనేది ఎన్ని కార్యక్రమాలు చేసిన పూర్తిస్థాయిలో అమలు కావడం లేదు. కానీ కేజీ నుండి పీజీ వరకు పారిశుధ్యంపై కార్యక్రమాలు చేపడతాం.

**శ్రీనివాసులు, రామపురం గ్రామం, పెనుగొండ:** మేం సర్పంచులుగా ఎందుకు గెలిచామా అని బాధపడుతున్నాం. మాకు విధులు ఏమీ లేవు. ప్రజలకు సేవచేసే అవకాశం సర్పంచులకు ప్రభుత్వం ఇవ్వడం లేదు. మీరు అధికారంలోకి వచ్చాక మాకు విధులు, నిధులు ఇస్తారా?

**లోకేష్:** సర్పంచులకు రాజ్యాంగం ఇచ్చిన హక్కులన్నింటినీ అమలు చేస్తాం. వలంటీర్లు, సచివాలయాలు, సర్పంచులను అనుసంధానం చేస్తాం. సర్పంచులకు విధులు, నిధులు ఇస్తాం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులను ఇస్తాం.

**గోపాలకృష్ణ, బీజేపీ సర్పంచ్, ఉప్పలూరు, కడప:** గతంలో కొన్ని వృత్తులకు కరెంటు బిల్లులు మినహాయింపు ఉండేది. నేడు అది రద్దయ్యింది. మీరు వచ్చాక మమ్మల్ని ఏ విధంగా ఆదుకుంటారు?

**లోకేష్:** మేం అధికారంలోకి వచ్చే సమయానికి రూ.1,850కోట్లు పంచాయతీలకు బకాయిలుండేవి. వాటిని మేం రెండు విడతల్లో కొంతమేరకు పూర్తిచేశాం. ప్రభుత్వం మారడంతో ఈ భారాన్ని పంచాయతీలపై వైసీపీ ప్రభుత్వం వేసింది. మేం అధికారంలోకి వచ్చాక ప్రభుత్వమే పంచాయతీల బకాయిలును నాలుగు విడతల్లో కడతాం.

**వసంత్ కుమార్, అకునూరు గ్రామం సర్పంచ్, ఉయ్యూరు:** పంచాయతీ నిధులు దారిమళ్లించకుండా మీరు ఎటువంటి చర్యలు తీసుకుంటారు?

**లోకేష్:** వైసీపీ ప్రభుత్వం పంచాయతీలకు అసలు నిధులు ఇవ్వడం లేదు. మేం అధికారంలోకి వచ్చాక నిధులు దారిమళ్లకుండా చర్యలు తీసుకుంటాం.

**భూషణ్, ధర్మవరం నియోజకవర్గం, సత్యసాయిజిల్లా:** రాయలసీమలో భూగర్భ జలాలు అడుగంటిపోయాయి. మీరు అధికారంలోకి వచ్చాక నీటి సమస్యను పరిష్కరించడానికి ఎలాంటి చర్యలు తీసుకుంటారు?

**లోకేష్:** నీటిని ఎలా సద్వినియోగం చేసుకోవాలో చంద్రబాబు క్లారిటీతో ఉన్నారు. గతంలో నీటి కుంటల తవ్వకం పథకం, గొలుసుకట్టు చెరువులు ఏర్పాటు చేయడం వంటి అనేక కార్యక్రమాలు చేయించారు. నదులను కూడా అనుసంధానం చేసి నీటి సమస్యను పరిష్కరిస్తాం. గ్రామాల్లోని చెరువులను నీటితో నింపుతాం.

**చందాఖాన్, కౌతాళం మాజీ ఎంపీపీ, కర్నూలుజిల్లా:** మా ప్రాంతంలో కనీస సౌకర్యాలు లేవు. చింత, గానుగ, వేప చెట్లను పెంచాల్సిన అవసరం ఉంది. దీన్ని ఉపాధిహామీ పథకానికి అనుసంధానం చేసి చెట్లను పెంచాలి. చెట్ల పెంపకమే ఓ ఉపాధిమార్గంగా మారుతుంది. దీన్ని చట్టబద్ధంగా అమలు చేస్తారా?

**లోకేష్:** చెట్ల పెంపకంతో పాటు, హార్టీకల్చర్ ను కూడా అభివృద్ధి చేస్తే రాయలసీమలో ఉపయోగకరంగా ఉంటుంది. దీనిద్వారా ఆర్థిక వనరులు వస్తాయి. చెట్ల పెంపకం పనులను ఖచ్చితంగా అమలు చేస్తాం.

**కాట్రపాడు సర్పంచ్, గుంటూరుజిల్లా:** వైసీపీ దోచుకున్న నిధులను మాకు ఇస్తారా? మీ ప్రభుత్వం కేటాయించే నిధులే ఇస్తారా?

**లోకేష్:** పంచాయతీ నిధులు దారిమళ్లడం వల్ల కేంద్రం ఇవ్వాల్సిన రూ.2,200కోట్లను కేంద్రం నిలిపేసింది. పంచాయతీలకు వైసీపీ ప్రభుత్వం లాక్కున్న నిధులను ఇచ్చే విధానంపై పార్టీతో చర్చించి మంచి నిర్ణయం తీసుకుంటాం. నేను మంత్రిగా ఉన్నప్పుడు చివరిగా రూ.14వేల కోట్లు ఉపాధిహామీ నిధులను తీసుకున్నాం. కానీ నేడు కేంద్రం ఏపీకి ఉపాధిహామీ నిధులను తగ్గించింది. కరెంటు బిల్లుల భారం సర్పంచులపై పడకుండా మేం చర్యలు తీసుకుంటాం.

**ప్రశ్న:** గత ప్రభుత్వాలు ఉచిత విద్యుత్ ఇస్తే, ఆ కాలం నాటి బిల్లులు పెండింగ్ ఉన్నాయని వైసీపీ ప్రభుత్వం బిల్లులు వసూలు చేస్తోంది. మీరు దాన్ని ఎలా పరిష్కరిస్తారు?

**లోకేష్:** ఒక్క సంవత్సరం ఓపిక పట్టండి. బిల్లులు ఎవరూ కట్టొద్దు. మేం వచ్చాక చెల్లిస్తాం.

**ఎన్.అరుణ, ఆలూరు సర్పంచ్:** నేను బీఈడీ చదివి గ్రామానికి సేవ చేద్దామని సర్పంచ్ అయ్యాను. కానీ 10రోజులకు ఒకసారి నీళ్లు వస్తున్నాయి. మీరు అధికారంలోకి వచ్చాక కనీసం రెండు రోజులకు ఒకసారి అయినా నీళ్లు ఇస్తారా?

**లోకేష్:** రెండు రోజులకు ఒకసారి కాదు, 24గంటలూ తాగునీరు అందుబాటులో ఉండేలా మేం చర్యలు తీసుకుంటాం. వాటర్ గ్రిడ్ లను పూర్తిచేస్తాం. ఆలూరు బెంజి మంత్రికి ప్రజల సమస్యలపై శ్రద్ధ లేదు. అతనికి కేవలం బెంజికార్లలో తిరగడంపైనే దృష్టి ఉంది. మీరు సర్పంచ్ గా ఏ పనులు చేద్దామని కలలు కన్నారో, ఆ కలలను టీడీపీ నెరవేరుస్తుంది.

**షహానా, అలగొండ సర్పంచ్, పత్తికొండ:** మా గ్రామంలో చెరువు ఉంది. దానిపై రైతులు ఆధారపడి ఉన్నారు. చెరువు పూడిక తీయడం లేదు. గ్రామానికి సొంత నిధులతో పనులు చేస్తున్నాం.

**లోకేష్:** గొలుసుకట్టు చెరువులను అభివృద్ధి చేయడం ద్వారా నీటి సమస్యను పరిష్కరిస్తాం.

**మోహన్ రెడ్డి, పాణ్యం:** స్థానిక ఎమ్మెల్యే సర్పంచులను చంపుతామని బెదిరిస్తున్నాడు. ఏపీఐఐసీ భూములను ఎమ్మెల్యే లాక్కున్నాడు. మీరు అధికారంలోకి వచ్చాక ఆ భూములను కాపాడాలి.

**లోకేష్:** ఓర్వకల్లులో పరిశ్రమలు పెట్టేందుకు భూములను ఏపీఐఐసీ ద్వారా సేకరించాం. మేం అధికారంలోకి వచ్చాక కర్నూలు కేంద్రంగా ఫార్మా పరిశ్రమలు పెట్టి యువతకు ఉద్యోగాలు ఇస్తాం. కర్నూలును అభివృద్ధి చేస్తాం.



# దళిత ద్రోహి జగన్‌రెడ్డి, దళిత బాంధవుడు - పేదల పెన్నిధి చంద్రన్న

(మొదటిపేజి తరువాయి)

ప్రతి దళిత గృహానికి పంపించనున్నట్లు వెల్లడించారు. జగన్ బాగోతాన్ని, దుర్మార్గాలను దళితవాడల్లో ఎండగట్టి, అబద్ధాలు, అసత్యాలతో దళితుల ఓట్లు దండుకున్న జగన్మోహనరెడ్డి పతనానికి నాందిపలుకుతామని వారు శపథం చేశారు. పుస్తకావిష్కరణ సందర్భంగా నాయకుల వ్యాఖ్యలు వారి మాటల్లోనే

**జగన్మోహన్ రెడ్డి పతనానికి నాందిపలుకుతాం : వర్ల రామయ్య (టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యులు)**



'దళితబాంధవుడు-పేదలపాలిటి పెన్నిధి చంద్రన్న' అని మేమంటాం. కాదనే ధైర్యం ప్రభుత్వంలోని దళితమంత్రులకు, వైసీపీదళితనేతలకు, మరీముఖ్యంగా సజ్జల రామకృష్ణా రెడ్డికి ఉందా? ఎందుకంటే దళితుల్ని ఆడిస్తున్న రింగ్ మాస్టర్ సజ్జల రామకృష్ణారెడ్డే. దళిత ద్రోహి జగన్ అని మేం అంటున్నాం. కాదనే ధైర్యముంటే మాతో బహిరంగచర్చకు వస్తారా? దళితనేతలతో, దళితమంత్రులతో సమావేశాలు పెట్టే హక్కు ఈ ప్రభుత్వానికి, సజ్జలకు ఎక్క డుంది? డాక్టర్ సుధాకర్ ఎందుకు చనిపోయాడో, పోలీస్ స్టేషన్లో వరప్రసాద్ కు శిరోముండనం ఎందుకు జరిగిందో, ఓంప్రతాప్ అనే దళితయువకుడు ఎందుకు చనిపోయాడో, ఎవరు చంపారో, దళితఆడబిడ్డల మానప్రాణాలను ఎందుకు బలితీసుకున్నారో, ఎవరు బలితీసుకున్నా రో సమాధానంచెప్పాకే సజ్జల దళిత సమావేశాలు నిర్వహించాలి. పులివెందులలో నాగమ్మపై ఎవరు అత్యాచారంచేశారో, ఎందుకుచంపారో సమాధానంచెప్పాకే ముఖ్యమంత్రి దళిత మం త్రులతో మీటింగ్ లు పెట్టాలి. ఏం నైతిక అర్హత ఉందని ముఖ్యమంత్రి దళితమంత్రులు, దళిత నేతలతో సమావేశాలు పెడుతున్నాడు? ఏం ఇరగబొడిచాడని ముఖ్యమంత్రి సమావేశాలు పెడుతున్నాడు. మీ బాగోతాన్ని ప్రతిదళితఇల్లు, వాడవాడా తెలియచేస్తాం. చంద్రబాబు ముమ్మాటికీ దళిత బాంధవుడు.. పేదలపెన్నిధే. దళితుల్ని తన ఇనుప పాదాల కింద వేసి తొక్కుతున్న జగన్మోహన్ రెడ్డి దళితబాంధవుడా? ఎస్సీఎస్టీ కమిషన్ ఏర్పాటు చేసింది చంద్రబాబు. ఎస్పీని, కలెక్టర్ ను కూడా ప్రశ్నించే హక్కు దళితులకు ఇచ్చిన చంద్రబాబు వారికి బాంధవుడా..దళితుల్ని ఇనుపపాదాలకింద వేసి తొక్కుతున్న జగన్మోహన్ రెడ్డా? కాదని చెప్పే దమ్ము, ధైర్యం సజ్జలకు ఉందా? ఆధారాలతో సహా తామునిరూపిస్తాం. ప్రపంచఖ్యాతిగాంచిన డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ పేరుతో బీ.ఆర్.అం బేద్కర్ విదేశీవిద్య పథకాన్ని చంద్రబాబు తీసుకొస్తే, జగన్ దానిపేరు మార్చి తనపేరు పెట్టు కుంటాడా? జగనన్న విదేశీవిద్యాదీవెనా..అంబేద్కర్ పేరు తీసి, తనపేరు పెట్టుకుంటే, చొక్కా విప్పిన మంత్రిగానీ, ఇతరదళితమంత్రులుగానీ ఏమిటిదని ముఖ్యమంత్రిని ప్రశ్నించారా? డాక్టర్ అంబేద్కర్ కంటే జగన్ గొప్పవాడా? దీనిపై సజ్జల సమాధానంచెప్పాలి. జగన్ అంబే ద్కర్ పేరుతీసేసి, తనపేరు పెట్టిననాడు బుద్ధి, జ్ఞానంలేని మంత్రులు ఎందుకు నోరెత్తలేదు? ఈరోజు మీటింగ్ లు పెట్టి ఏం మాట్లాడతారు? ఆహా సజ్జల..జై జగన్ అంటారా? దళితులకోసం చంద్రబాబు అమలుచేసిన 28 ప్రత్యేక పథకాల్ని జగన్ రద్దుచేసినప్పుడు దళిత మంత్రులు నోరెత్తారా? ఎమ్మెల్సీ అనంతబాబు మనిషికాదు.. పశువు అని నేనంటాను . కాదని చెప్పే ధైర్యం సజ్జలకు, దళితమంత్రులకు ఉందా? తనవద్ద పనిచేసే దళితడ్రైవర్ సుబ్రహ్మణ్యాన్నిచంపేసి శవాన్ని డోర్ డెలివరీ చేస్తాడా? అంతకండ కావరమా అతనికి? అ నంతబాబుపై ఇప్పటివరకు చర్యలుతీసుకోని ఈ ప్రభుత్వంలో ఇంకా దళితమంత్రులు కొనసా గడం సిగ్గుచేటు. జూపూడి ప్రభాకర్ కు బుద్ధిలేదా? షేక్స్ పియర్ డ్రామాలో యూ టూ బ్రూట స్ లాంటి వాడు జూపూడి. చివరిరోజుల్లో చంద్రబాబు కన్నెర్రచేసి ఉంటే జూపూడి, మరోఅధికారిజైలు పాలయ్యేవారు. టీడీపీప్రభుత్వం వచ్చిన తొలిరోజునే జూపూడినోట నిజాలుపలికిస్తాం. 'దళితద్రోహి జగన్ రెడ్డి : దళితబాంధవుడు, పేదలపెన్నిధి చంద్రబాబు' పుస్తకాల్ని ప్రతి దళితుడి ఇంటికి పంపిస్తాం. జగన్ బాగోతాన్ని, దుర్మార్గాలను దళితవాడల్లో ఎండగడతాం. అబద్ధాలు, అసత్యాలతో దళితులఓట్లు దండుకున్న జగన్మోహన్ రెడ్డి పతనం దళితులచేతు ల్లోనే ఉంది." టీడీపీ విడుదలచేసిన పుస్తకంలోని ప్రతి అంశాన్ని ఆధారాలతో సహా నిరూపించడానికి తాము సిద్ధం. దళితమంత్రులు ఎవరైనా,ఎప్పుడైనా చిత్తశుద్ధితో నిజాయితీతో చర్చకు రావచ్చు. ఊరికే నోళ్లున్నాయని ఇష్టమొచ్చినట్టు మాట్లాడటంకాదు.

**చంద్రబాబు దళితులకు చేసిన సంక్షేమం, మేలుని ఆధారాలు, లెక్కలతో సహా నిరూపిస్తాం : శ్రీ నక్కా ఆనంద్ బాబు (టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యులు, మాజీమంత్రి)**



'దళితద్రోహి జగన్ రెడ్డి : దళితబాంధవుడు, పేదలపెన్నిధి చంద్రబాబు' అన్నది యదార్థం. మేం రాజకీయాలకోసం మాట్లాడటంలేదు. ఉన్ననిజాన్ని, జరిగిన వాస్తవాలనే చెబుతున్నాం . మంది ఉన్నారని, నోళ్లున్నాయని అడ్డగోలుగా మాట్లాడటంకాదు. ఏమాత్రం చిత్తశుద్ధి, దమ్ము, ధైర్యమున్నా మేం విడుదలచేసిన పుస్తకంపై నిజాయితీగా చర్చకురావాలి. నిన్న బట్టలుఊడదీసుకొని తిరిగిన మంత్రి అయినా, మేరుగనాగార్జున అయినా ఎవరొచ్చినా సరే, నేను, రామయ్యగారు ఆధారాలతో సహా పుస్తకంలోని అంశాలను నిరూపిస్తం. గూగుల్ లో, సోషల్ మీడియాలో చంద్రబాబుపై కావాలనే విషప్రచారం చేస్తున్నారు. నిజాయి తీగా దళితులకోసం, వారిసంక్షేమం, అభివృద్ధికోసం పనిచేసింది తెలుగుదేశం పార్టీనే. వారి అభివృద్ధికి, సంక్షేమానికి బీజంవేసింది స్వర్గీయ ఎన్టీఆర్ అయితే, దాన్ని కొనసాగించింది చంద్రబాబుగారు. జస్టిస్ పున్నయ్య కమిషన్ దగ్గరనుంచి చూస్తే చంద్రబాబు దళితులకు ఏం చేశారో అర్థమవతుంది. దేశంలో జాతీయఎస్సీఎస్టీ కమిషన్ ఉండేది. కానీ రాష్ట్రంలో ప్రత్యేకం గా చంద్రబాబుగారే ఎస్సీఎస్టీ కమిషన్ ఏర్పాటుచేశారు. ఆ ఘనతదేశంలో చంద్రబాబుకి తప్ప ఎవరికీ లేదని ఘంటాపథంగా చెప్పగలం. జస్టిస్ పున్నయ్య కమిషన్ ఇచ్చిన ప్రతి రికమండే షన్ ను చంద్రబాబుగారు ఆమోదించి, అమలుకోసం 18జీవోలు విడుదలచేశారు. జగన్ ఈ 4ఏళ్లలో ఇలాంటిది ఒక్కటైనా దళితుకోసంచేశాడా? ఎస్సీఎస్టీ కార్పొరేషన్ ను జగన్ మూడు ముక్కలుచేశాడు? మాల, మాదిగ, రెల్లి కార్పొరేషన్లు అన్నాడు. మూడు కార్పొరేషన్లకు కనీసం మూడురూపాయలైనా ఇచ్చాడా? అసలు సిగ్గు, లజ్జ ఉండే మాట్లాడుతున్నారా? తమప్రభుత్వం ఎస్సీఎస్టీ కార్పొరేషన్ ద్వారా 4లక్షలమంది దళితయువతకు ఉపాధికల్పించాము. తాను సాంఘికసంక్షేమశాఖ మంత్రిగా ఉన్నప్పుడు దళితులకు టీడీపీప్రభుత్వం ఎంతఖర్చుపెట్టిందో ఆధారాలతోసహా బయటపెడ తాను. ఇప్పుడు మంత్రిగాఉన్న నాగార్జున జగన్ ప్రభుత్వం ఏంచేసిందో చెప్పగలడా? చేతగా ని మాటలు తప్ప ఏమీచెప్పలేరు. అమ్మఒడి దళితులకే ఇస్తున్నారా? అందరికీ ఇస్తున్నా రు. రెసిడెన్షియల్ వ్యవస్థకు శ్రీకారంచుట్టిందే తెలుగుదేశంప్రభుత్వం. వాటిని వందలసంఖ్యకు చేర్చింది చంద్రబాబుగారు. జగన్ వచ్చాక టీడీపీప్రభుత్వం ప్రారంభించిన ఒక్క రెసిడెన్షియల్ స్కూల్ ని అయినా పూర్తిచేశాడా? దళితబిడ్డలకోసం చంద్రబాబు బెస్ట్ అవైలబుల్ స్కూళ్లు తీసుకొస్తే, జగన్ వాటిని రద్దుచేశాడు. దళితయువతను విదేశాలకు పంపేందుకుచంద్రబాబు డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ విదేశీవిద్యపథకం తీసుకొస్తే, దాని పేరుజగనన్న విదేశీవిద్యగా మార్చి ఎవరికీ రూపాయిఇవ్వకుండా నీరుగార్చాడు. ఎన్టీఆర్ విద్యోన్నతి పథకాన్ని, భూమి కొనుగోలుపథకం, ఇన్నోవాకార్లు ఇచ్చేపథకాల్ని రద్దుచేశాడు. ఎస్సీఎస్టీలపై అట్రాసిటీకేసులు పెట్టిన ఘనత జగన్ కే దక్కింది. దళితరైతులకు బేడీలు వేసిన దరిద్రపు ప్రభుత్వం జగన్ ప్రభుత్వం. సబ్ ప్లాన్ అమలుపై దళితవాడల్లో చర్చకు వచ్చేధైర్యం దళితమంత్రులకు ఉందా? టీడీపీప్రభుత్వం దళితవాడల్లో మౌలికవసతుల కల్పనకు ఐదేళ్లలో రూ.45వేలకోట్లు ఖర్చుపెడితే, జగన్ రూ.33వేలకోట్ల సబ్ ప్లాన్ నిధులు దారిమళ్లించాడు. దళితులకు అదనంగా రావాల్సినసౌకర్యాలను జగన్ రద్దుచేశాడు. డిగ్రీచదివిన దళితయువకుడు పీజీ చదవకుండాచేశాడు. బీటెక్ చదివినవారు ఎంటెక్ చదవకుండా చేశాడు. జీవోనెం-77 తీసుకొచ్చి వారి ఉన్నతచదువులకు గండికొట్టాడు. యూనివర్సిటీల్లో సీట్లువస్తే తప్ప, ఎయిడెడ్, అన్ ఎయిడెడ్ కాలేజీల్లో చదివేఅవకాశం లేకుండా చేసింది జగన్ కాదా? చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఒకదళితకుటుంబంలో ఎంతమంది పిల్లలుంటే, అందరికీ చదువుకోవడానికి అవకాశం కల్పించారు. ఇప్పుడుజగన్ ఒక్కడికే అమ్మఒడి ఇవ్వడం అన్యాయంకాదా? దళితులకు చంద్రబాబు అమలుచేసిన పథకాల్ని దారుణంగా రద్దుచేసింది కాక, సిగ్గులేకుండా నోళ్లున్నాయని ఇష్టమొచ్చినట్టు మాట్లాడతారా? నేను చెప్పిన అంశాలపై ఎప్పుడైనా, ఎక్కడైనా సరే చర్చకు సిద్ధం. ఉత్తుత్తి ప్రమాణాలు, చర్చలుకాకుండా చిత్తశుద్ధితోచర్చకు రావాలని దళితమంత్రులకు సవాల్ విసురుతున్నా. దళితులకు జగన్ రద్దుచేసిన పథకాలు ఒకెత్తు అయితే, దళితులు,దళిత ఆడబిడ్డలపై జరిగిన హత్యలు, అత్యాచారాలు మరోఎత్తు. వాటిపై కూడా చర్చకు సిద్ధమే." తాడేపల్లికి భయపడి దళితమంత్రులు, వైసీపీలోని దళితనేతలు చచ్చుపాముల్లా ప్రవర్తిస్తున్నారు.



# దళిత ద్రోహి జగన్‌రెడ్డి, దళిత బాంధవుడు - పేదల పెన్నిధి చంద్రన్న

(IVతరువాయి)

**దళితులపై జగన్ దాడులు, దుర్మార్గాలకు పాల్పడినప్పుడు మంత్రి సురేశ్ చొక్కాలు విప్పలేదేం? : శ్రీమతి పీతలసుజాత (మాజీ మంత్రి).**



" వైసీపీప్రభుత్వం ఆదినుంచి ప్రజావ్యతిరేక విధానాలనే నమ్ముకుంది. జడ్ ప్లస్ కేటగిరి భద్రత ఉన్న చంద్రబాబునాయుడి పర్యటనలు అడ్డుకోవడం జగన్ ప్రభుత్వ దిగజారుడుతనానికి నిదర్శనం. రిజర్వుడు నియోజకవర్గాల్లో చంద్రబాబుని అడ్డుకోవడానికి, ప్రభుత్వం దళితుల్ని అవమానించేలా వ్యవహరిస్తోంది. యర్రగొండపాలెంలో మంత్రి ఆదిమూలపుసురేశ్ తీరు యావత్ దళితజాతికే కళంకం. చంద్రబాబునాయుడి పర్యటనల్లో తలెత్తే సంఘటనలు రాష్ట్ర ఇంటిలిజెన్స్ వ్యవస్థకు తెలియవా? అన్యాయంగా, అక్రమంగా టీడీపీనేతలపై కేసులపెట్టడాని కే ఇంటిలిజెన్స్, పోలీస్ వ్యవస్థలు పనిచేస్తాయా? 4 ఏళ్లలో జగన్, అతనిప్రభుత్వం దళితులకు తీరని అన్యాయంచేసింది. తాము విడుదలచేసి న పుస్తకంపై దమ్ముంటే ప్రభుత్వంలోని దళితమంత్రులు ఎవరైనాసరే చర్చకురావచ్చు. తెలు గుదేశం ప్రభుత్వం, చంద్రబాబుగారు దళితులకోసం అమలుచేసిన సంక్షేమం, పథకాలపై పూ ర్తివాస్తవాలు, ఆధారాలతోసహా నిరూపించడానికి తాముసిద్ధం. తాడేపల్లికి భయపడి దళిత మంత్రులు, వైసీపీదళితనేతలు చచ్చపాముల్లా ప్రవర్తిస్తున్నారు. దళితజాతిపై జగన్ దాడులు , దురాగతాలు చేయించినప్పుడు మంత్రి సురేశ్ ఎందుకు చొక్కాలు విప్పలేదు? మేరుగ నా గార్జున ఎందుకు మాట్లాడలేదు? జూపూడి ఎందుకు స్పందిచలేదు? ఎవరు తమకు న్యాయం చేస్తారో, ఎవరు అన్యాయం చేస్తున్నారో దళితులకు అర్థమైంది. సరైన సమయంలో వారు సరై న విధంగా ప్రభుత్వానికి బుద్ధిచెబుతారు."

**దళిత మహిళల మానప్రాణాల్ని క్రూరాతిక్రూరంగా బలితీసుకుంటున్న జగన్ , దళితుల బిడ్డ ఎలా అవుతాడు? : పిల్లి మాణిక్యరావు (టీడీపీ అధికారప్రతినిధి).**



"దళితులపై జరిగిన దాడులు, హత్యలు, అత్యాచారాలపై, దళితుల అభివృద్ధి, సంక్షేమానికి టీడీపీప్రభుత్వం ఎంతఖర్చుపెట్టి, ఎంతమేలుచేసిందో చర్చకు రావాలని మా పార్టీనేతలు కోరా రు. దానిపై నిజాయితీగా, చిత్తశు ద్ధితో చర్చకు వచ్చేధైర్యం దళితమంత్రులకు లేకపోతే, మగాడైతే సజ్జల అయినా రావచ్చు. జగన్ ప్రభుత్వంలో దళితులపై హత్యలు, అత్యాచారాలే జరగలేదనే ఆధారాలుంటే వాటితో చర్చకు రావచ్చు, రూ.2.50లక్షలకోట్ల ప్రభుత్వబడ్జెట్లో రూ.30వేలకోట్లు దళితులసంక్షేమానికే ఖర్చుపెట్టామని నిరూపించే ఆధారాలు ఉన్నా చర్చ కు రావచ్చు. చంద్రబాబునాయుడు గారు దళితుల్లో ఎవరు పుట్టాలని కోరుకుంటారుఅన్నట్టు విషప్రచారం చేశారు. దానిపై సాక్షిలో దిక్కుమాలినప్రచారం చేశారు. అలానే లోకేశ్ గారిపై అబద్ధాలు రాశా రు. ఆ తప్పుడురాతల్ని దళితులమెడల్లో బోర్డుల్లా కట్టి, వారిని మూర్ఖరోగుల్లా మార్చి రోడ్ల పైకి వదులుతున్నారు. జగన్ దళితుల బిడ్డ ఎలా అవుతాడు? ఆయన మా బిడ్డే అయితే, మావాళ్లను ఎందుకింత దారుణంగా చంపాడు? మా ఆడబిడ్డల్ని ఎందుకింత క్రూరాతిక్రూరం గా బలితీసుకుంటున్నాడు? ఇలాంటి అంశాలపై కూడా ప్రభుత్వంలోని దళితనేతలు చర్చకు రావాలి అని డిమాండ్ చేస్తున్నాం." నెల్లూరు మేయర్ స్రవంతిపై దాడిచేసిన వైసీపీ కౌన్సిలర్లపై ప్రభుత్వం వెంటనే కఠినచర్యలు తీసుకోవాలి.

**ఎస్టీమహిళపై జరిగిన దాడి జగన్ అండతో జరిగిందే: ధారునాయక్ (టీడీపీ ఎస్టీవిభాగం రాష్ట్ర అధ్యక్షులు)**



"నెల్లూరుమేయర్ స్రవంతిగారిపై వైసీపీ కౌన్సిలర్లు గూండాల్లా ప్రవర్తించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. శ్రీనివాస యాదవ్, విజయభాస్కర్ రెడ్డి, గౌరిరెడ్డిలు మేయర్ స్రవంతిపై ప్రవ ర్తించిన తీరుచూసి ప్రజలు ముక్కునవేలేసుకుంటున్నారు. ఎస్టీ వర్గానికి చెందిన మహిళపై అలా ప్రవర్తించే ధైర్యాన్నిచ్చింది జగన్మోహన్ రెడ్డే. గుంటూరుజిల్లా నకరికల్లు తండాలో గిరిజన మహిళను వైసీపీకార్యకర్త శ్రీనివాసరెడ్డి ట్రాక్టర్ తో తొక్కించి చంపేస్తే ఇంతవరకు ఈ ప్రభుత్వం అతనిపై ఎలాంటిచర్యలు తీసుకోలేదు. రాష్ట్రంలో ప్రజలకున్న సమస్యల్ని పట్టించు కోని జగన్ ప్రభుత్వం, ఎస్టీలపై మాత్రం యథేచ్ఛగా దాడులకు తెగబడుతోంది. గిరిజనులపై దాడులుచేయడం హత్యలుచేయడమే జగన్ ప్రభుత్వ పనా? నెల్లూరుఘటనలో ఎస్టీమహిళ స్రవంతిపై దాడిచేసిన ముగ్గురు కౌన్సిలర్లపై ప్రభుత్వం కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం.

గతంలో జగన్ పాదయాత్రసమయంలో గిరిజనులకు కల్లబొల్లికబుర్లుచెప్పాడు. అధికారంలోకి వచ్చాక గిరిజనులకు అందాల్సిన పథకాల్ని రద్దుచేశాడు. కేంద్రప్రభుత్వ పథకమైన ఎన్.ఎస్. డీ.ఎఫ్.సీ ని కూడా దుర్వినియోగంచేశాడు. జగన్ ప్రభుత్వం ఇతరకులాల్ని ఎస్టీల్లో చేరుస్తూ తీర్మానం చేయడాన్ని వ్యతిరేకిస్తున్నాం."

**దళితమంత్రులు, వైసీపీదళితనేతలు నిజంగా సిగ్గుపడాలి. పాతర్ల రమేశ్ : (టీడీపీ అధికారప్రతినిధి)**



దళితులకోసం అనేకసంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన చంద్రబాబుగారిని, మంత్రి సురేశ్ ఇష్ట మొచ్చినట్టు మాట్లాడటం సిగ్గుచేటు. దళితమంత్రులు, వైసీపీనేతలు నిజంగా సిగ్గుపడాలి. మంత్రి సురేశ్ నలబెలూన్లు, నల్లచొక్కాలతో ప్రతిపక్షనేతపై దాడికి యత్నించడం దుర్మార్గం. దళితులపథకాల్ని రద్దుచేసిన జగన్ కు వత్తాసుగా మేరుగనాగార్జున మాట్లాడటం సిగ్గుచేటు."

**దళితమంత్రుల చిల్లరమాటలు నమ్మేస్థితిలో లేదు : అఖిల్ : (ఎస్సీసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు).**



"ప్రభుత్వంలోని దళితమంత్రులు, వైసీపీలోని దళితనేతల్లో ప్రవహిస్తున్నది దళితరక్తమే అయితే వారుసిగ్గుతో తలదించుకోవాలి. దళితబాంధవుడు చంద్రబాబునాయుడు గారే అనిచెప్పడం పచ్చినిజం. దళితజాతి ఇకముందు జగన్ కల్లబొల్లి మాటలు, ప్రభుత్వంలోని దళితమంత్రుల చిల్లరమాటలు నమ్మేస్థితిలో లేదు. దళితజాతి మొత్తం జగన్ , అతనిప్రభు త్వం భరతంపట్టడానికి సిద్ధంగా ఉంది. చంద్రబాబునాయుడే లక్ష్యంగా దళిత నియోజకవర్గాల్లో చిల్లరవేషాలేస్తే మీ సంగతేంటో తేలుస్తాం."



చైతన్యరథం

# అన్నదాతలు విలపిస్తుంటే జగన్ స్వార్ధ రాజకీయాలు: మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి



జగన్ ప్రభుత్వ రైతువ్యతిరేక విధానాలను రైతుల్ని కోలుకోలేనివిధంగా దెబ్బతీస్తు న్నాయని, అకాలవర్షాలు, ఈదురు గాలుల వల్ల గోదావరిజిల్లాల్లో వరిరైతులు తీవ్రంగా నష్టపో యారని, మామిడి, ఇతరపంటలు బాగా దెబ్బతిన్నా యని, ఇంతనష్టం జరిగినా ముఖ్యమంత్రి మాత్రం హూకిల్డ్ బాబాయ్ ప్రశ్నచుట్టూనే తిరుగుతున్నాడని. ఎవరు చంపారో సుస్పష్టంగా తెలిసినా, దోషుల్ని తప్పించాలనే మహాకార్యంలో తలమునకలై ఉన్నాడని టీడీపీనేత, తెలుగురైతు విభాగం రాష్ట్రఅధ్యక్షులు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి స్పష్టంచేశారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు . "రాష్ట్ర, కేంద్ర నిఘాసంస్థలు, సీబీఐ వివేకాహత్యకేసుని చేధించి, దోషుల్ని శిక్షించడానికి ప్రయత్నిస్తుంటే, జగన్ మాత్రం తనవాళ్లను కాపాడుకోవాలనే మహాకార్యంలో మునిగిపోయి, రైతాంగాన్ని, వారిసమస్యల్ని గాలికొదిలేశాడు.

ప్రభుత్వనిర్వాకం, జగన్ అసమర్థత వల్ల రాష్ట్రరైతాంగం పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. గోదావరి జిల్లాల్లో రైతులు ఈ ఏడాది ముందుగా రబీసాగుకు వెళ్లడంవల్లే ఇప్పుడు అకాల వర్షాలబారిన పడి ధాన్యాన్ని నీళ్లపాలుచేసుకున్నారు. ఖరీఫ్ కాలంలో రైతుల క్రాప్ హాలిడే ప్రకటించడానికి, జగన్ ప్రభుత్వ చేతగానితనమే కారణం. మొదటిపంటకు విరామమిచ్చి, రెండోపంట చేతికొచ్చేసమయానికి వర్షంపాలైంది. లక్షలాదిఎకరాల్లో పంటనష్టం జరిగింది. ప్రభుత్వం గతంలో సకాలంలో ధాన్యం సేకరించకపోవడం వల్లే ఈ నష్టం జరిగింది. ఇప్పటికైనా ప్రభుత్వం రైతులవద్ద ఉన్నధాన్యాన్ని వీలైనంతత్వరగా మిల్లులకు తరలించాలని డిమాం డ్ చేస్తున్నాం. చాలాప్రాంతాల్లో ధాన్యం బస్తాల్లో నింపి, మెట్టుకట్టారు. దాన్నికూడా ప్రభుత్వం కొనాలి. రైతులకు నష్టంలేకుండా పండినప్రతిధాన్యం గింజా కొంటామన్న జగన్మోహన్ రెడ్డి, తనహామీని నిలబెట్టుకోవాలి. ధాన్యంతడిచి నష్టపోయిన రైతులతోపాటు, వర్షాలకు దెబ్బ తిన్న అరటి, మామిడి, మిరప రైతుల్ని ప్రభుత్వమే ఆదుకోవాలి.

పంటఉత్పత్తులు కాపాడుకునే క్రమంలో పిడుగుపాటుతో మరణించినరైతుల కుటుంబాల్ని జగన్ ఆదుకోవాలి. ఒక్కో రైతు కుటుంబానికి రూ.25 లక్షల పరిహారం ఇవ్వాలి. వర్షాలకు తడిచిన రంగుమారిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొని, రైతులకు వెంటనే డబ్బులివ్వాలి. మిరప, మామిడిరైతుల్ని ఆదుకోవాలి. మామిడి, మిరప రైతులు కూడా అకాల వర్షాలకు నష్టపోయారు. కొన్నిచోట్ల పంటఉత్పత్తుల్ని కాపాడుకునేక్రమంలో రైతులు పిడుగు పాటుకు గురై ప్రాణాలు కోల్పోయారు. జగన్ రెడ్డి తక్షణమే మృతుల కుటుంబాలను పరామర్శించి, ఒక్కోరైతు కుటుంబానికి రూ.25లక్షల పరిహారం ఇవ్వాలని తెలుగుదేశంపార్టీ అనుబంధవిభాగమైన రైతువిభాగం డిమాండ్ చేస్తోంది. ఒకవైపున అకాల వర్షాలకు పంటలుదెబ్బతింటుంటే, మరోపక్క చాలా ప్రాంతాల్లో నీటివసతి లేక పంటలు ఎండిపోతున్నాయి. పశువులకు కూడా తాగడానికి నీళ్లుదొరకని పరిస్థితి. కా లువల్లో ప్రవహిస్తున్న నీరు తూములకు ఎక్కి రైతుల పొలాలకు చేరే పరిస్థితి లేదు. చెరువు లు నిండటంలేదు. నీటి ఎద్దడి కారణంగా రైతులు లక్షల రూపాయలు పెట్టుబడిపెట్టి. పంటల్ని ఎలా కాపాడు కోవాలా అని డీలా పడిపోతున్నాడు. ఒకటో కృష్ణుడు అనిల్ కుమార్ కల్లబొల్లి కబుర్లతో కాలయాపనచేసి వెళ్లిపోయాడు. ఇప్పుడున్న రెండోకృష్ణుడు అంబటిరాంబాబు అతనికంటే ఘనుణ్ణి అన్నట్లు ఊకదంపుడు ఉపన్యాసాలతో రైతులనోట్లో మట్టికొడుతున్నాడు. అజ్ఞానంతో మాట్లాడుతూ. నోటిపారుదలశాఖమంత్రిగా పేరుపొందాడు. నాగార్జునసాగర్ కుడికాలువ నుంచి వదిలా మంటున్న 6టీఎంసీల నీరు మిరపపంటల్ని కాపాడుకోవడానికి సరిపోదు. కనీసం 10 టీఎంసీలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం. గుంటూరు, ప్రకాశం జిల్లాల్లోని మిరపరైతులతో పాటు, ఇతరప్రాంతాల్లోనివారు ఒకటిరెండు తడులకోసమే నానాతంటాలు పడుతున్నారు. రాష్ట్రప్రభుత్వ అసమర్థ నీటినిర్వహణవల్లే రైతులు నష్టపోతు న్నారు. రైతులనుంచి మిర్చి ఉత్పత్తుల్ని ప్రభుత్వమే గిట్టుబాటుధరకు కొనాలని. మామిడి, మిరప రైతులకు ఇన్ పుట్ సబ్సిడీ అందించాలని డిమాండ్ చేస్తున్నాం. పంటల్ని కాపాడుకోవడానికి నీళ్లలేక ఇబ్బందిపడుతున్న మిరప రైతులకు చివరి ఆయకట్టువరకు సాగునీరు అందించాలి. రెండో కృష్ణుడు అంబటి రాంబాబు ఉపన్యాసాలుమాని, రైతులకు నీళ్లిచ్చి, పంటలు కాపాడటంపై శ్రద్ధపెట్టాలి." అని శ్రీనివాసరెడ్డి సూచించారు.

## మైనార్టీలకు దగ్గా చేసిన జగన్: బొండా ఉమా



విజయవాడ మొగల్రాజపురంలోని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వర రావు కార్యాలయం వద్ద మైనారిటీ సమస్యలపై తెలుగుదేశం పార్టీ సెంట్రల్ నియోజకవర్గ మైనార్టీ సెల్ రూపొందించిన కరపత్రం, గోడ స్టిక్కర్‌ను మైనారిటీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బొండా ఉమ మాట్లాడుతు వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 2019 జూన్ నుండి 2021 ఆగస్టు వరకు దాదాపు 1.483.62 కోట్ల రూపాయల మైనార్టీ నిధులను దారి మళ్ళించారు. గత తెలుగుదేశం ప్రభుత్వం ముస్లిం మైనార్టీ పిల్లలు చదువుకోవడానికి ఉన్నత విద్య విదేశీ విద్య అందిస్తే ఈ జగన్మోహన్ రెడ్డి వచ్చిన తర్వాత దానిని రద్దు చేశారన్నారు. ఎన్నో ఏళ్లుగా పేద ముస్లిం మహిళలు పెళ్లి చేసుకోవడానికి అందించే దుల్హన్ పెళ్లి కానుకను కూడా రద్దుచేసి వారికి ద్రోహం చేశారని, జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఇస్లామిక్ బ్యాంక్ అంటే వడ్డీ లేకుండా రుణాలు ఇవ్వడం ఆ బ్యాంకును ఏర్పాటు చేస్తామని హామీని ఇచ్చి తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత ఆవుసే ఎత్తటం లేదని విమర్శించారు. గత తెలుగుదేశం ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 316 దర్గాలు, 1365 మసీదులు 43 కభరస్థాన్లు 1548 అకూరా?నాలు 66 యుద్ధాలు 164 ముస్లిం ప్రార్థన మందిరాలు మొత్తం సుమారు 3,500కు మరమ్మతులు, ఇతర భవనాల నిర్మాణాలకు నిధులు ఖర్చు చేసిందని, ఒక్కో జిల్లాకు 2.50 కోట్లు మసీదుల మరమ్మతుల కోసం మంజూరు చేశారని అయితే జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత షాదీ కానాలకు 10 కోట్లు కేటాయించి చేతులు దులుపుకుంది అని, మిగతా పనులు ఎలా పూర్తి చేయాలో అధికారులకు కూడా అర్థం కావడం లేదన్నారు.

## మా దరిద్రం నువ్వే జగన్: తంగిరాల సౌమ్య



రాష్ట్రంలో వైసీపీ పార్టీ పతనం మొదలైందని మాజీ శాసనసభ్యులు తంగిరాల సౌమ్య వ్యాఖ్యానించారు. వైసీపీ పార్టీకి ప్రజలే తగిన బుద్ధి చెప్తారని వ్యాఖ్యానించారు. ఈ మేరకు స్థానిక టిడిపి నేతలతో కలిసి కంచికచర్ల టౌన్ ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ "ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిచ్చి పరాకాష్టకు చేరి. తెలుగుదేశం పార్టీని ఎక్కడికక్కడ నిలువరించాలని చూస్తున్నాడు." వచ్చే ఎన్నికలలో వైసీపీ పార్టీ భూస్థాపితం కావడం తథ్యమని, వైసీపీ నేతలు ప్రజలలో, ప్రజాక్షేత్రంలో తిరిగే పరిస్థితి లేదన్నారు. మా నమ్మకం నువ్వే జగన్ అంటూ జగన్ రెడ్డి ఇళ్లకు స్టిక్కర్లు వేస్తున్నాడు. కానీ రాష్ట్ర ప్రజానీకం నువ్వే మా దరిద్రం అంటున్నారు. రాష్ట్రంలో ఉత్తుత్తి బటన్ నొక్కుడు తప్ప అభివృద్ధి ఏది ఎక్కడా లేదు? వచ్చే ఎన్నికల్లో టీడీపీ గెలుపు రాష్ట్రానికి, రాష్ట్ర అభివృద్ధికి అత్యంత అవసరం.

# చంద్రబాబుకు భద్రత పెంచాలి

### టీడీపీ అధికార ప్రతినిధి పాతర్ల రమేష్



చంద్రబాబుపై రాళ్ల దాడి జగన్‌రెడ్డి అరాచక పాలనకు నిదర్శనమని, దాడికి పాల్పడిన మంత్రి ఆదిమూలపు సురేష్‌పై కేసు నమోదుచేసి అరెస్ట్ చేయాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. విజయవాడలో విలేకరులతో మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం వల్ల చంద్రబాబుకు ప్రాణహాని ఉందని, కేంద్రం జోక్యం చేసుకుని తగిన రక్షణ కల్పించాలని, ఇప్పటికి పదిసార్లు చంద్రబాబుపై దాడులు చేశారని ఆయన ఆక్షేపించారు. చంద్రబాబు ఇంటిపై జోగి రమేష్ దాడికి పాల్పడ్డారని, టీడీపీ కార్యాలయంపై దాడి చేసిన వారిపై పోలీసులు ఇంత వరకు పోలీసులు ఎందుకు చర్యలు తీసుకోలేదో చెప్పాలన్నారు. మంత్రి సురేష్, వైసిపి కార్యకర్తలు కలిసే ఒక పథకం ప్రకారమే చంద్రబాబుపై దాడికి పాల్పడ్డారని, వెంటనే కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని ఈ ఘటనపై విచారణ జరిపించాలని కోరారు. యర్రగొండపాలెం ఘటనపై ఇప్పటి వరకు డీజీపీ ఎందుకు స్పందచలేదో చెప్పాలన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయని, ఎన్.ఎస్.జీ భద్రతలో ఉన్న వ్యక్తిపైనే దాడులకు పాల్పడితే ఇక రాష్ట్రంలో సామాన్యుల పరిస్థితి ఏంటి? అని ప్రశ్నించారు. దళితులను అవమానించారని పదే పదే చెబుతున్న మంత్రి ఆదిమూలపు సురేష్ కు జగన్ హయాంలో దళితులపై జరుగుతున్న దాడుల గురించి ఏం సమాధానం చెబుతారు? అని ప్రశ్నించారు. టీడీపీ ప్రభుత్వం కల్పించిన 27 దళిత పథకాలు రద్దు చేయడంతో పాటు... 12వేల ఎకరాల దళితుల భూములను బలవం తంగా వైసీపీ స్వాధీనం చేసుకుంద న్నారు. నాలుగేళ్లలో దళితుల్ని అన్ని విధాలుగా మోసం చేసిన జగన్ రెడ్డి... మరోసారి అదే దళితుల్ని అడ్డుపెట్టుకుని రాజకీయ లబ్ధి పొందే ప్రయత్నం చేస్తున్నాడని రమేష్ మండిపడ్డారు. వైసీపీ పాలనలో ఏ ఒక్కరికి భద్రత లేదని రాష్ట్ర పరిస్థితిపై కేంద్రం స్పందించి చంద్రబాబుకు భద్రత పెంచాలని డిమాండ్ చేశారు.



సొంత ఇళ్లు కట్టుకునే సామాన్యులకు అసలు ఇసుక ఎక్కడా దొరకడం లేదు. రాష్ట్రం నుండి పొరుగు రాష్ట్రాలకు ఇసుక మాఫియా ద్వారా లక్షల టన్నులు ఇసుక తరలిపోతుంది. వైసిపికి ప్రజలు తగిన సమయంలో బుద్ధి చెబుతారు.
- కిడారి శ్రావణ్ కుమార్, మాజీ మంత్రి

# అధికారం కోసం జగన్ చేసిన పాపాలే జగన్‌ని జైలుకి పంపుతాయి : పల్లా శ్రీనివాస్





జగన్ రెడ్డి అవినీతి అరాచక పాలనలో రాష్ట్ర ప్రజలు విసిగి వేసారి పోయారని, అధికారం కోసం జగన్ రెడ్డి చేసిన పాపాలే జగన్ రెడ్డిని చర్లపల్లి జైలుకి పంపుతాయిని, ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి పదంలో ప్రయాణించాలంటే సైకో పాలను పోయి తెలుగుదేశం పార్టీ పాలన రావాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలుగుదేశంపార్టీ గాజువాక నియోజక వర్గ ఇన్చార్జ్ జిల్లా పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు. పల్లా శ్రీనివాస్ అధ్యక్షతన గాజువాక టిడిపి కార్యాలయం నందు గాజువాక నియోజకవర్గ క్లస్టర్, యూనిట్,భూత్ ఇందార్జీలు, వార్డు అధ్యక్ష ప్రధాన కార్యదర్సులుతో ఇంటిగ్రేటెడ్ శిక్షణ ద్వారా ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సమావేశానికి ట్రైనర్స్‌గా విశాఖ పార్లమెంటరీ ఐటీడీపీ అధ్యక్షులు కోట నరేష్, ప్రధాన కార్యదర్శి పాశర్ల తరుణ్, రియల్ టైం సర్వీసెస్ కోఆర్డినేటర్లు మహమ్మద్ గౌస్, శిక్షణ తరగతులు నిర్వహించారు.ఈసందర్భంగా పల్లా శ్రీనివాస రావు మాట్లాడుతూ టిడిపి నాయకులు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకుంటూ పార్టీ రూపొందించిన యాప్లను సక్రమంగా వినియో గిస్తూ సోషల్ మీడియాలో దూసుకు వెళ్లాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

## రాష్ట్ర ప్రజలపైన వైసిపి ప్రభుత్వం మోపిన వాటిపైన ఇంటింటా ప్రచారం : కోళ్ల లలిత



జామి మండలం, రామయ్య పాలెం,జాగరం గ్రామం లోని టిడిపి విశాఖ పార్లమెంట్ మహిళా ఆర్గనైజింగ్ సెక్రెటరీ, 10వ క్లస్టర్ కోఆర్డి నేటర్ మాకి రెడ్డి శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ప్రతిష్టాకంగా చేపట్టిన "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమము" ను రామయ్య పాలెం గ్రామంలో రాష్ట్ర ప్రజలపైన వైసీపీ ప్రభుత్వం మోపిన, పెంచిన నిత్యావసరాల సరుకుల ధరలు, వంట గ్యాస్, కరెంట్ బిల్లు వంటి వాటిపైన ఇంటింటా ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శృంగవరపుకోట నియోజకవర్గం టీడీపీ ఇంఛార్జ్ శ్రీమతి కోళ్ల లలిత కుమారి మరియు రాష్ట్ర కార్యని ర్వహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాం ప్రసాద్ పాల్గొన్నారు. జాగరంలో ఉన్న మహిళలు హారతులు ఇస్తూ ఘన స్వాగతం పలికారు.

## దళిత ద్రోహి మంత్రి ఆదిమూలపు సురేష్‌ను తక్షణమే బర్తరఫ్ చేయాలి : ఆరేటి మహేష్‌బాబు



దళిత ద్రోహి మంత్రి ఆది మూలపు సురేష్ ను తక్షణమే మంత్రి వర్గం నుంచి గవర్నర్ బర్తరఫ్ చేయాలి. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆరేటి మహేష్ బాబు డిమాండ్ చేశారు.ఆదిమూలపు సురేష్ మంత్రివా, లేక జగన్ రెడ్డి బానిసవా అంటూ ఎద్దేవా చేశారు. దళితులను దళితుల ఆత్మగౌరవాన్ని నీ యొక్క స్వలాభం కోసం స్వార్ధ ప్రయోజ నాల కోసం జగన్ రెడ్డి కాళ్ల దగ్గర తాకట్టు పెడితే సహించేది లేదని హెచ్చరించారు. జగన్ రెడ్డి దళితుల పథకాలన్ని రద్దు చేస్తుం టే మౌనంగా ఉండటానికి సిగ్గు లేదా అన్నారు. దళితులపై అరాచకాలు చేస్తున్న దళిత పథకాలను తీసేసినా, స్పందించని వైసిపి దళిత ఎమ్మెల్యేలు మంత్రులు మీరే నిజమైన దళిత ద్రోహులని పేర్కొన్నారు. దళితుల అభివృద్ధిపై దళితుల సాధికారతపై చిత్తశుద్ధి ఉంటే దళిత పథకాలను ఎందుకు తీసేశావు జగన్ రెడ్డి అంటూ నిలదీసి వైసీపీ దళిత ఎమ్మెల్యేలు మంత్రులు, రాజీనామాలు చేయాలని వాపోయారు.మంత్రి పదవిని అడ్డం పెట్టుకొని అధికారాన్ని దుర్వినియోగం చేసి చంద్రబాబు వాహనంపై దాడులకు నేపథ్యం వహించిన మంత్రి ఆది మూలపు సురేషని గవర్నర్ తక్షణమే మంత్రి పదవి నుంచి భర్తరఫ్ చేయాలి.

## చిత్తశుద్ధిగలిగిన కార్యకర్తలు కలిగిన ఏకైక పార్టీ టీడిపి : గోరంట్ల బుచ్చయ్య చౌదరి



చిత్తశుద్ధి గలిగిన కార్యకర్తలు కలిగిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. ధవలేశ్వరం స్థానిక వీరభద్ర కళ్యాణ మండపంలో ధవలేశ్వరం టౌన్ ప్రెసిడెంట్ పండూరి అప్పారావు ఆధ్వర్యంలో ధవలేశ్వరం గ్రామయూనిట్ ఇన్చార్జిలతో, బూత్ కన్వీనర్ల మరియు కుటుంబ సాధికార సభ్యులతో నిర్వహించిన సమావేశంలో ముఖ్యఅతిథిగా రాజమండ్రి రూరల్ గోరంట్ల బుచ్చయ్య చౌదరి గారు పాల్గొన్నారు. ఈ సమావేశంలో గోరంట్ల మాట్లాడుతూ నియోజకవర్గంలో చేయవలసిన ముఖ్యమైన కార్యక్రమాలను ఆయన వివరించారు. ప్రతి ఒక్కరూ ఓటరు వెరిఫికేషన్ ఓటర్ హౌస్ మాపింగ్ పై అవగాహన కలిగి ఉండాలని ఇప్పటికే ఓటర్ వెరిఫికేషన్ పూర్తి అయిందని తరువాత వాటర్ హౌస్ మ్యాపింగ్ ప్రక్రియను చేపట్టాలని వారు అన్నారు. అలాగే ఇప్పటికే నియమించిన బూత్ కన్వీనర్ కు తమ తమ బూతుపై పూర్తి అవగాహన కల్పించాలని అలాగే మన పార్టీ వాడు అయ్యుండి ధైర్యంగా నిజాయితీగా తన కర్తవ్యాన్ని చేపట్టే కుటుంబ సారధులను నియమించాలని వాటిలో మహిళలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన తెలియజేశారు.

## వైసిపి విధ్వంసకర పాలనకు అడ్డుకట్ట వేస్తాం : మాజీ మంత్రి కోండ్రు



రాజాం పట్టణం టిడిపి కార్యాలయంలో సోమవారం నాడు నిర్వహించిన మీడియా సమావేశంలో మాజీ మంత్రి కోండ్రు మురళీ మోహన్ మాట్లాడుతూ మాజీ ముఖ్య మంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ప్రకాశం జిల్లా యర్రగొండపాలెంలో కాన్వాయ్ పై వైసీపీ నాయకులు చేసిన దాడిని తీవ్రంగా ఖండించారు. అధికారం లో ఉన్న మంత్రి సురేష్ అర్ధనగ్న ప్రద ర్శన చూస్తే ప్రజాస్వామ్యమే సిగ్గుపడు తోందన్నారు. దళితుల ఆత్మగౌరవాన్ని నడి వీధుల్లో అపహాస్యం చేసిన ఘనత మంత్రి సురేష్‌కు దక్కిందన్నారు. వైసీపీ ప్రభుత్వం నాలుగేళ్ల పాలనలో దళితులపై దాడులు జరుగుతున్నా,ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు పక్కదోవ పడుతున్నా,నోరు మెదపని మంత్రి ఆదిమూలపు సురేష్ అర్ధ నగ్న ప్రదర్శ నతో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు అడ్డుకోవాలని ప్రయత్నించడం సిగ్గుచేటు. మంత్రి సురేష్ దళిత ద్రోహి ఆయన కేవలం తన పదవి కాపాడుకోవడానికి, జగన్ మెప్పు పొందడానికే ఇటువంటి దుశ్చర్యలకు పూనుకుంటున్నారు.వైకాపా ఎమ్మెల్సీ అనంతబాబు దళిత డ్రైవర్ని హత్య చేస్తే అతడిని పార్టీ నుంచి సస్పెండ్ కూడా చేయలేదు. కిరాయి మూకలతో రాళ్ల దాడి చేయించిన మంత్రి ఆదిమూలపు సురేష్ పై క్రిమినల్ కేసులు పెట్టి, మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని కోండ్రు డిమాండ్ చేసారు. అధికారం చేపట్టిన నుండి ఎస్సీ ఎస్టీ బీసీలకు తీవ్ర అన్యాయం చేశారు.పతిపక్ష నేతకు భద్రత కల్పించాల్సిన బాధ్యత రాష్ట్ర పోలీసులపై ఉంది అలాంటిది పోలీసులు వైసీపీ నేతలకు కొమ్ముకాస్తున్నారు.వైసీపీ ప్రభుత్వం నాలుగు సంవత్సరాలు గడిచినా కనీసం రాష్ట్రాన్ని అభివృద్ధి చెయ్యలేక తీవ్ర సంక్షోభం లోకి నెట్టారని దుయ్యబట్టారు.




కేంద్ర పార్టీ ఆదేశాలు మేరకు కురుపాం నియోజకవర్గం అయిదు మండలాల ఇంటిగ్రేటెడ్ శిక్షణా కార్యక్రమము చినమేరంగిలో జరిగినది . ఈ కార్యక్రమానికి శాసనమండలి సభ్యులు విజయరామరాజు, ఇంచార్జి జగదీశ్వరి, ముఖ్య అతిథి లుగా హాజరు అయ్యారు . ఈ శిక్షణా కార్యక్రమ ములో మండలపార్టీ అధ్యక్షులు ,కురుపాం పోల్ కోఆర్డినేటర్ ,అరకు పార్ల మెంట్ ట్రైనింగ్ ఇందార్జిలు ,క్లస్టర్ ,యూనిట్ ,బూత్ ఇందార్జిలు పాల్గొన్నారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

గోదావరి

చైతన్యరథం

https://www.telugudesam.org/



గత రెండు రోజులు కురిసిన వర్షాలు వల్ల కళ్ళల్లో ఉన్న ధాన్యం మొత్తం తడిసిపోయి రైతులు నష్టపోయారు. ప్రభుత్వం వారిని ఆదుకోవాలి. తడిసిన, మొలకెత్తిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలి.

- వనమాడి కొండబాబు, మాజీ ఎమ్మెల్యే

## సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించుకోవాలి : తోట సీతారామలక్ష్మీ

తెలుగుదేశంపార్టీ భీమవరం నియోజకవర్గ ఇన్చార్జ్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మీ అధ్యక్షతన జిల్లా టిడిపి కార్యాలయం నందు నియోజకవర్గ ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా తోట సీతారామలక్ష్మి మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ నాయకులు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకుంటూ పార్టీ రూపొందించిన యాప్లను సక్రమంగా వినియోగిస్తూ సోషల్ మీడియాలో దూసుకు వెళ్లాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి మాట్లాడుతూ భీమవరం మండలం పట్టణంలోని అసెంబ్లీ క్లస్టర్,యూనిట్,భూత్ ఇంచార్జీలు గ్రామ,వార్డు అధ్యక్ష కార్యదర్శులు ఇంటిగ్రేటెడ్ శిక్షణ ద్వారా తరిఫీదు పొంది పార్టీ కార్యక్రమాలను ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజల్లో తీసుకువెళ్లాలని తెలిపారు. నియోజవర్గ పరిశీలకుడు రాష్ట్ర కార్యదర్శి దాసరి ఆంజనేయులు మాట్లాడుతూ టిడిపి అధినేత



చంద్రబాబు నూతన టెక్నాలజీని పార్టీ సేవలకు వినియోగిస్తూ మనఅందరికీ అందుబాటులోకి తీసుకువచ్చారని అటెక్నాలజీని ప్రతిఒక్కరూ ఉపయోగించుకోవాలని కోరారు. రాష్ట్ర కార్యదర్శి వెంద్ర శ్రీనివాస్ మాట్లాడుతూ వివేకానంద హత్యలో ఎంపీ అవినాష్ రెడ్డికి సీబీఐ ఉచ్చు బిగిస్తుందని వైసీపీ నాయకులు కేసులో ముద్దాయిలుగా ఖాయమన్నారు. శిక్షణ కార్యక్రమంలో మన టిడిపి యాప్ గురించి ట్రైనర్ ఉప్పులూరి చంద్రశేఖర్ ఆర్.టి.ఎస్ ట్రైనర్ మీసాల రవికుమార్ ఓటర్ వెరిఫికేషన్ మ్యాపింగ్ లపై ట్రైనర్ పూడి నాగరాజులు శిక్షణ ఇచ్చారు.

## 3వ రోజు పొలిట్ బ్యూరో సభ్యులను కలిసిన నవీన్



తన ఎంపి అభ్యర్థిత్వాన్ని బలపరచాలని కాకినాడ పార్లమెంటు అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మంత్రి వర్యులు యనమల రామకృష్ణుడీ ని, మాజీ మంత్రి ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్పను, మాజీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు ను, నవీన్ మర్యాద పూర్వకంగా కలిశారు. తనకు తన తండ్రి 35, సంవత్సరాల రాజకీయం తో పాటు ఎదుగుతూ వచ్చానని అలాగే తమ ప్రభుత్వ హయాంలో జిల్లా పరిషత్ ఛైర్మన్ గా జిల్లా పై తనకు పూర్తి అవగాహన ఉందని, జిల్లా లో ఏమేమి సమస్యలు ఉన్నాయో పార్టీ ప్రతిపక్షంలోకి వచ్చిన నాటి నుంచి తాను జిల్లాలో ప్రతి రోజు ఎదొక గ్రామంలో పార్టీని నమ్ముకున్న కార్యకర్తల్లో మనోధైర్యాన్ని నింపుతు గతేడాది జగ్గంపేట నియోజకవర్గంలో పాదయాత్ర చేసి పార్టీలోను కార్యకర్తల్లో రానున్నది తెలుగుదేశం ప్రభుత్వం అని ఎవ్వరూ అధైర్యం పడవద్దని చెప్పి నియోజకవర్గం అంత తిరిగానని అన్నారు.

## జగన్ అవినీతి, అరాచకపాలనలో రాష్ట్ర ప్రజలు విసిగిపోయారు : వనమాడి కొండబాబు

జగన్ రెడ్డి అవినీతి అరాచక పాలనలో రాష్ట్ర ప్రజలు విసిగి వేసారి పోయారని, అధికారం కోసం జగన్ చేసిన పాపాలే జగన్ని చర్లపల్లి జైలుకి పంపుతాయిని, రాష్ట్రం అభివృద్ధి పదంలో ప్రయాణించాలంటే సైకో పాలను పోయి టిడిపి పాలన రావాలని ప్రజలు కోరుకుంటున్నారని కాకినాడ సిటీ మాజీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు నియోజవర్గ ఇన్చార్జ్ వనమాడి కొండబాబు అధ్యక్షతన ఓటర్ వెరిఫికేషన్, హౌస మ్యాపింగ్,



ఐటిడిపి, రైట్ ట్రైం స్ట్రాటజీ, సోషల్ మీడియా తదితర అంశాలపై కాకినాడ సిటీ నియోజక వర్గ క్లస్టర్, యూనిట్, బూత్ కన్వినర్ లకు ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. శిక్షణ కార్యక్రమానికి విశ్లేషకులుగా సాయి దత్త, శివశంకర్, దినేష్ వర్మ, హాజరై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.



రామచంద్రపురం పట్టణం 22వ వార్డునందు నియోజకవర్గ ఇన్ ఛార్జ్ రెడ్డి సుబ్రహ్మణ్యం ఆదేశాలమేరకు ఇదేమి ఖర్మ మనరాష్ట్రానికి అనే కార్యక్రమం పట్టణ పార్టీ అధ్యక్షులు కడియాల రాఘవన్ ఆధ్వర్యంలో జరిగింది. ప్రభుత్వ వైఫల్యాలపై ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

## జ్యోతుల నవీన్ సమక్షంలో టిడిపిలోకి చేరికలు



స్థానిక రావులమ్మ నగర్ లోని టిడిపి కార్యాలయంలో జగ్గంపేట మండలం జె. కొత్తూరు గ్రామానికి చెందిన జగ్గంపేట మండలం జనసేన పార్టీ కార్యదర్శి బద్ది సురేష్, బద్ది రాము, బద్ది గిరిబాబు, ఆకుల ప్రసాద్, బద్ది శ్రీను, త్రిపుర శెట్టి వీరబాబు, కాకర నాగబాబు, పురం శెట్టి లక్ష్మి, గల్లా వెంకటలక్ష్మి, త్రిపురశెట్టి సోమరాజు, నక్కన రాణి, కర్రీ వినయ్, తదితరులు జనసేన పార్టీకి రాజీనామా చేసి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. సురేష్ కు టిడిపి కండువా కప్పి తెలుగుదేశం పార్టీలో సాదరంగా జ్యోతుల నెహ్రూ స్వాగతించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ జనసేన జగ్గంపేట మండల కార్యదర్శిగా పనిచేస్తున్నాను. జ్యోతుల నెహ్రూ నాయకత్వాన్ని బలపరుస్తూ నా అనుచర గణం 200 మందితో తెలుగుదేశం పార్టీలో చేరుతున్నానని అన్నారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ బద్ది సురేష్ నాయకత్వంలో 200 మంది టీడీపీలో చేరడం తెలుగుదేశం పార్టీ పాత కొత్త కలయికతో మరింత బలవపేతం అవుతుందని రేపు రాబోయే రోజుల్లో సురేష్ ను మంచి నాయకుడిగా తయారు చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, సుంకవిల్లి రాజు, చల్లారామ్మూర్తి, నకిరేడ్డి సూర్యవతి, చింతల కన్నారావు, సైన్యం శ్రీను, కేసిరెడ్డి శ్రీను, కేసు బోయిన లోవరాజు, దంట లోవ ప్రసాద్ , కామరాజు, అడపాతాతాజీ, అడప అబ్బాయి, నకిరేడ్డి జయ్యన్న, మాజీ ఎంపీటీసీ గొంతెన శేషు లు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సంఘీభావం తెలియజేసిన గన్ని వీరాంజనేయులు

రైతు కిసాన్ సంఘం అద్వర్యంలో ఉంగుటూరు నియోజకవర్గ కేంద్రంలో గల ఉంగుటూరు తహశీల్దార్ కార్యాలయం ముట్టడికి టిడిపి, ఏలూరు జిల్లా అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు సంఘీబావం ప్రకటించారు. గన్ని వీరాంజనేయులు మాట్లా డుతూ పరిపాలన చేయించేవాడు చేసే వాడు ఒక అసమర్ధుడని జగన్ సైకో మనస్త త్వం గలవాడని ఆయన అన్నారు. రైతులం తా బాదల్లో ఉంటే తాడేపల్లి పాలెస్‌లో పడుకుని నవ్వుకుంటున్నాడు. అటువంటి వ్యక్తిని ఎన్నుకోవడం రైతులుగా మేము చేసిన పాపం మా చెప్పుతో మేము కొట్టు కోవాలి అని రైతులు వాపోతున్నారు. తన



అనుచరుల్ని రక్షించు కోవడానికే అతని సమయ మంతా వెచ్చిస్తు న్నాడు. ఇంకా ప్రజా సమస్యలు ఏమి పట్టించు కుంటున్నా డని ఆయన అన్నారు. మాకు ప్రజా ప్రజా ప్రతినిధులమీద నమ్మకం లేదని, కలెక్టర్ మీకు చేతులెత్తి నమస్కారం చేస్తున్నాం. సమస్యను పరిష్కరించండి. లేదంటే, రైతులంతా ఏకమై ధాన్యాన్ని రోడ్లమీద పోసి దిగ్బంధం చేస్తాం అంటూ హెచ్చరించారు.

## అమలాపురంలో రైతు సమస్యలపై ధర్నా

అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు మట్టా మహాలక్ష్మి ప్రభాకర్ ఆధ్వర్యంలో రైతు సమస్యలపై



ధర్నా నిర్వహించారు.ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహ కార్యదర్శి మెట్ల రమణ బాబు పాల్గొన్నారు. అనంతరం ఆనందరావు మాట్లాడుతూ గత రెండు రోజులు కురుస్తున్న భారీ వర్షాలు వల్ల కళ్ళలోని ధాన్యం మొత్తం తడిసిపోయి రైతులు అందరూ నష్టపోయారని వెంటనే ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని, ఎటువంటి షరతులు లేకుండా రైతులు వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేయాలని, తడిసిన మొలకెత్తిన దాన్యం కూడా కొనుగోలు చేయాలనీ ప్రభుత్వని డిమాండ్ చేశారు.

### ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

అమరావతి

చైతన్యరథం

https://www.telugudesam.org/



వైసీపీ పాలనలో పంచాయతీలు దివాళా తీశాయని, పంచాయతీల నిధులు రూ.8.548.29కోట్లను దారిమళ్లించి దోచుకున్నారు. నామమాత్రంగా సర్పంచ్‌లను నియమించి పగ్గాలు సచివాలయ సిబ్బందికి ఇచ్చారు.
- దేవినేని ఉమామహేశ్వరరావు, మాజీ మంత్రి

## కృష్ణలంకలో ఇదేం ఖర్మ కార్యక్రమం

### - సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్



తూర్పు నియోజకవర్గ పరిధిలోని 21వ డివిజన్లో కృష్ణలంక రణదీప్ నగర్ లో ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం సోమవారం జరిగింది. తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ హాజరై ప్రతి ఇంటికి వెళ్ళి జగన్ అనుసరిస్తున్న విధానాల వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ తాను అధికా రంలోకి వస్తే మధ్యపాన నిషేదం అమలు చేస్తానని గొప్పగా వైఎస్. జగన్మోహన్ రెడ్డి చెప్పుకున్నాడని, మధ్యపాన నిషేదం చేయక పోయినా పర్వాలేదు. కాని ప్రభుత్వం సరఫ రా చేస్తున్న కల్తీ మద్యాన్ని తాగిన తమ శరీ రంలోని నరాల వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతోందని మద్యం తాగే వారు వాపోతు న్నారన్నారు. పచ్చి అబద్ధాలు ఆడి ప్రజలను మభ్యపెడుతున్న జగన్మోహన్రెడ్డికి ప్రజలే ఎన్ని కల్లో సరైన బుద్ధిచెప్పాలన్నారు. బి.సి సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గొరిపర్తి నామేశ్వరరావు మాట్లాడుతూ ఫించన్లు ఎలా తొలగించాలని అనే ఆలోచనలు చేసి అర్హు లైన వారికి ఫించన్లను జగన్మోహన్రెడ్డి ప్రభు త్వం తొలగిస్తున్నారన్నారు. గద్దె రామమో హన్ తన సొంత నిధులతో ఈ డివిజన్లోని మురుగునీటిని కృష్ణానదిలో కలిసేలా చేశార న్నారు. ఇప్పుడు ఆ వ్యవస్థను సక్రమంగా నిర్వహించకపోవడంతో ఈ డివిజన్లో దోమ ల సమస్య తీవ్రంగా ఉందన్నారు. స్థానికం గా ఉంటున్న యువత గంజాయికి అలవాటు పడిపోతున్నారని, గంజాయి మత్తులో గుం పులుగా చేసిన వివాదా లతో పాటుగా మహి ళలపై దాడులు చేస్తున్నా రని చెప్పారు. ఈ విషయాన్ని పోలీసులకు ఎన్నిసార్లు చెప్పిన స్పందన లేదన్నారు.

## రైతులకు చెల్లించాల్సిన ధాన్యం బకాయిలు చెల్లించకపోతే రోడ్డు ఎక్కుతా : దేవినేని ఉమా



రంగాపురం గ్రామంలో రైతులు స్థానిక నేతలతో కలిసి ధాన్యం కలం కేంద్రాలను టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చింతలపూడి ఎత్తిపోతల పథకం పూర్తి అయితే మీరు ఇంకో పది బస్తాలు ఎక్కువ పండించేవారు. వేల కోట్ల రూపాయలు ఖర్చు పెడితే ఈ అసమర్ధ, చేతకాని ప్రభుత్వం పథకాన్ని గాలికి వదిలేసింది. చింతలపూడి ఎత్తిపోతల పథకం పూర్తి చేస్తామని తిరువూరు వచ్చిన అసమర్ధ ముఖ్యమంత్రి ఎక్కడా చెప్పలేదు, ఆయన ఆరోజు నొక్కిన బటన్ డబ్బులు ఇప్పటికీ పడలేదు అంటున్నారు. నూజివీడు వచ్చిన చంద్రబాబు నాయుడు చింతలపూడి ఎత్తిపోతల పథకం పూర్తి చేసి నీరు ఇస్తామని చెప్పారు అది తెలుగుదేశం పార్టీ చిత్తశుద్ధి, రైతుల ధాన్యం కొనే పరిస్థితులు లేవు, గతంలో కొనుగోలు చేసిన ధాన్యం డబ్బులు ఇవ్వలేని ప్రభుత్వం.

## దళిత సర్పంచ్‌లపై జరుగుతున్న వివక్షను చూపుతూ నిరసన




జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా అవనిగడ్డ గాంధీ క్షేత్రములో జాతిపిత మహాత్మా గాంధీకి పూలమాలలు వేసి నివాళులర్పించింది. అవనిగడ్డ నియోజక వర్గంలో దళిత సర్పంచుల పై జరుగుతున్న వివక్షను చూపుతూ నిరసన తెలియజేశారు. దేశం అంతా అంబేద్కర్ రాజ్యాంగం నడుస్తుంటే, మన రాష్ట్రములో అందుకు విరుద్ధంగా ముఖ్యమంత్రి పరిపాలన చేస్తున్నాడు. ఓ పక్క పంచాయతీ సర్పంచులకు విధులు నిధులు లేక అల్లాడిపోతుంటే, రాష్ట్రం ఇవ్వకపోతే పోయింది కేంద్రం ఇచ్చే నిధులు కూడా రాష్ట్ర ప్రభుత్వం రాత్రికి రాత్రులే వేరే ఎకౌంట్లకు జమ చేసుకుంటుంది. ఇది దుర్మార్గమైన చర్య. ఓ పక్క రాష్ట్రంలో పంచాయతీ సర్పంచ్‌లు అందరూ నిధులు లేక అల్లాడిపోతుంటే, అవనిగడ్డ నియోజకవర్గం లో మాత్రం , రాజ్యాంగబద్ధంగా ఎన్నుకోబడినదళిత సర్పంచుల మీద అధికారులు నాయకులు వివక్ష చూపుతున్నారు.

## అభివృద్ధి జరిగింది టిడిపి హయాంలోనే



తిరువూరు నియోజకవర్గంలో అధికార పక్ష నాయకులను టిడిపి శ్రేణులు సెల్ఫీ ఛాలెంజలతో చెమటలు పట్టిస్తున్నారు. ఇటువంటి ఉద్రిక్త పరిస్థితుల నడుమ సెల్ఫీకి కాదేదీ అనర్హం అన్న చందంగా టీడీపీ ఎన్టీఆర్ జిల్లా ప్రధానకార్యదర్శి వాసం మునియ్య తనదైన స్టైల్‌లో ఇంటివద్ద నుండే ఎమ్మెల్యే రక్షణ నిధికి మరో సెల్ఫీ ఛాలెంజ్ సవాల్ విసిరారు. 2017, 2018 లో తాను ఏ-కొండూరు మండలం ఎంపీపీగా పంచాయతీరాజ్ శాఖ నుండి రెండు అవార్డులు తీసుకున్నానని, రక్షణ నిధి ఒక్క అవార్డు తెచ్చావా? అని తాను పొందిన అవార్డులతో సెల్ఫీ దిగి రక్షణనిధికి సవాల్ విసిరారు. టీడీపీ పాలనలో ఏ కొండూరు మండలాన్ని అభివృద్ధి చేశానని, ప్రభుత్వం దానికి గుర్తింపునిచ్చి, అవార్డులిచ్చిందని పేర్కొన్నారు.

## ఫ్లెక్సీల పేరుతో అల్లర్లు సృష్టించేందుకే ప్రయత్నం



గుంటూరు, పల్నాడు జిల్లాలో మా అధినేత పర్యటన నేపథ్యంలో వ్యతిరేకంగా అధికార పార్టీ నేతలు ఫ్లెక్సీలు ఏర్పాటుపై గుంటూరు పశ్చిమా నియోజకవర్గ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర ఆగ్రహం చేశారు. అధికార పార్టీ నేతలు ఫ్లెక్సీల పేరుతో అల్లర్ల సృష్టించేందుకు ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. వైసీపీ గూండాలతో కొంతమంది పోలీసులు చేతులు కలిపారని, రాళ్లు, కర్రలు, రాడ్లతో మా అధినేతపై దాడికి చేసేందుకు వైస్సార్ ప్రభుత్వం కుట్ర జరుగుతోందని రవీంద్ర ఆరోపించారు. మా అధి నేత చంద్రబాబు వచ్చే దారిలో నిరసన తెలపడానికి మీ ప్రభుత్వం వైస్సార్ పార్టీ నేతలకు, కార్యకర్తలకు పోలీసులు అనుతిచ్చారా అని ప్రశ్నించారు. భద్రత వున్న మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి భారీ భద్రత కల్పించాలని డీజీపీని కోరారు. నారా చంద్రబాబు నాయుడుపై గతంలో దాడి చేయించిన, వారిని గుర్తించి నేతలు, వారి అనుచరులపై చర్యలు తీసుకోవాలి కోవెలమూడి రవీంద్ర డిమాండ్ చేశారు.

## పామర్రు టౌన్‌లో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' నిరసన కార్యక్రమం



పామర్రు టౌన్ లో జరిగిన "ఇదేం ఖర్మ - మన రాష్ట్రానికి" నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా రైతుల సమస్యల గురించి, అక్రమ ఇసుక విధానం గురించి, విద్యుత్ ఛార్జీలు పెంపు వంటి అనేక సమస్యల గురించి ప్రజలకు వివరించి వారి వద్ద ఈ ప్రభుత్వ పనితీరు గురించి సమాచారం సేకరించిన తెలుగుదేశం పార్టీ పామర్రు నియోజకవర్గం ఇంచార్జ్ వర్ల కుమార్ రాజా.వారితో పాటు టౌన్ అధ్యక్షులు పరసా సుబ్రహ్మణ్యం, టౌన్ కార్యదర్శి మంతెన రామాంజనేయులు, సీనియర్ నాయకులు,టౌన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యంగ్ టైగర్ లోకేష్ చిత్రపటానికి పాలాభిషేకం



యువగళం పాదయాత్ర 1000 కిలోమీటర్లు పూర్తయిన సందర్భ ంగా తెలుగుదేశం పార్టీ ఆదేశాను సారం నియోజక వర్గ టీడీపీ ఇంఛార్జి మరియు రాష్ట్రటీడీపీ కార్య నిర్వాహక కార్యదర్శి కాగిత కృష్ణ ప్రసాద్ గూడూరు మండలంలో మన యువనేత యంగ్ టైగర్ నారా లోకేష్ బాబుకి పాలాభిషేకం చేసి ర్యాలీ నిర్వహించడం జరిగింది. కాగిత మాట్లాడుతూ టిడిపి హయంలో సంక్షేమ పథకాలు అమలు చేయటం జరిగింది. యువగళం పాదయాత్ర లో జనం లోకేష్ బాబుకి నీరాజనాలు పలుకుతూంటే వైసిపినాయకుడికి 2024లో ప్రజలు బుద్ధి చెపుతారు అని అర్థమైంది. అందుకే చంద్ర బాబు నాయుడు రోడ్‌షో ను అడ్డుకోమని యర్రగొండపాలెంలో వైసీపీ మంత్రికి, వైసీపీ నాయకులకు ఆర్డర్ జారీ చేశారు అని కాగిత అన్నారు.

## ఎమ్మెల్యే రక్షణనిధికి ఛాలెంజ్ విసిరిన శావల దేవదత్



అన్నా క్యాంటీన్ సెల్ఫీ సవాల్ టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ డాక్టర్ ఎన్టీఆర్ ప్రతి పేదవాడికి కూడు, నీడ, గుడ్డ అనే అంశాలపై పార్టీని స్థాపిం చారు. దానిలో భాగంగా కూడు అనే అంశాన్ని కొనసాగిస్తూ నారా చంద్రబాబు నాయుడు అన్న క్యాంటీన్‌ని ప్రారంభిస్తే, సైకో జగన్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్న క్యాంటీన్ మూసివేసి పేదవాడి పొట్ట కొట్టి, అనారోగ్యానికి గురిచేసి, వారికి వైద్యం చేయడానికని అన్నా క్యాంటీన్ తీసేసి వైద్యశాలను నిర్మించడం పేదలను ఇబ్బంది గురి చేయడం కాదా. దీనికి స్థానిక ఎమ్మెల్యే రక్షణ నిధి ఏమని సమాధానం ఇస్తారు అని అడిగారు. ఇప్పటికైనా అన్న క్యాంటీన్ తెరుస్తారా, లేదా అని శావల దేవతద్ ప్రశ్నించారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

దక్షిణ కోస్తా

చైతన్యరథం

https://www.telugudesam.org/



> వైసిపి ప్రభుత్వంలో స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు అయిన సర్పంచ్, ఎంపిటిసి, ఎంపిపి, జెడ్పీటీసీలకు కనీస గౌరవం కూడా లేదు. టిడిపి హయాంలో ఒక వెలుగు వెలిగిన సర్పంచులు బిచ్చగాళ్లలా మారారు.
>
> - కందుల నారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యే

## కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పంచాయతీ రాజ్ అవార్డుల్లో నాడు ప్రథమం నేడు అథమం : చేజర్ల



కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 46 జాతీయ అవార్డులలో పొరుగు రాష్ట్రం తెలంగాణకు 13 వస్తే మన రాష్ట్రానికి ఒక్కటి కూడా రాలేదని తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధానకార్యదర్శి, మాజీ జెడ్పీటీసీ సభ్యులు చేజర్ల వెంకటేశ్వరరెడ్డి ఎద్దేవా చేశారు. విలేకరుల సమావేశంలో చేజర్ల మాట్లాడుతూ నారా లోకేష్ పంచాయతీ రాజ్ శాఖ మంత్రిగా ఉన్న కాలంలో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన అవార్డులలో అత్యధికంగా మన రాష్ట్రానికి రాగా, నేడు ఒక్క అవార్డు కూడా రాలేదు. గ్రామ పంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇవ్వకపోగా.కేంద్ర ఇచ్చిన నిధులను కూడా లాక్కొని, పంచాయ తీలను నిర్వీర్యం చేసిందని ఆయన అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో గ్రామానికి మకుటంలేని మహారాజుగా ఒక్క వెలుగు వెలి గిన సర్పంచ్ లు, నేడు వైసిపి పాలనలో బిచ్చగా ళ్ళ గా మారిపోయారు. జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవ సందర్భంగా అయిన రాష్ట్ర ప్రభుత్వం, గ్రామ పంచాయతీలకు ఇవ్వవలసిన నిధులు, విధులు ఇచ్చి ఆదుకోవాలని ఆయన కోరారు. జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవ సందర్భంగా పంచాయతీ రాజ్ సంస్థల ప్రజా ప్రతినిధులు అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో గ్రామ పంచాయతీలకు స్వర్ణయుగం కాగా, వైసిపి పాలన చీకటి యుగం.తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ముఖ్యంగా నారా లోకేష్ పంచాయతీ రాజ్ శాఖ మంత్రిగా ఉన్న సమయంలో, గ్రామాల్లో మౌలిక సదుపాయాలను కల్పించి గ్రామాల స్వరుపాన్నే మార్చారన్నారు.

దేశంలోనే ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో గ్రామాలలో దాదాపు 25 వేల కిలోమటర్ల మేర సిమెంట్ రోడ్లు వేశారు.దాదాపు 30 లక్షల ఎల్ ఈ డి బల్బులు ఏర్పాటు చేశారన్నారు.

## ఫ్లెక్సీల పేరుతో అల్లర్లు సృష్టించేందుకే ప్రయత్నం : జీవి ఆంజనేయులు



గుంటూరు, పల్నాడు జిల్లాలో మా అధినేత పర్యటన నేపథ్యంలో వ్యతిరేకంగా అధికార పార్టీ నేతలు ఫ్లెక్సీలు ఏర్పాటుపై పల్నాడు జిల్లా టీడిపి అధ్యక్షులు జీవీ ఆంజనేయులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికార పార్టీ నేతలు ఫ్లెక్సీల పేరుతో అల్లర్ల సృష్టించేందుకు ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. వైసీపీ గూండాలతో కొంతమంది పోలీసులు చేతులు కలిపారని, రాళ్లు, కర్రలు, రాడ్లతో మా అధినేతపై దాడికి చేసేందుకు వైస్సార్ ప్రభుత్వం కుట్ర చేస్తుంది. ఈ విధంగా సిగ్గుమాలిన రాజకీయాలు, దిగజారి చేయడం చేతగాని జగన్ అండ్ కోకే చెల్లిందన్నారు.

మా అధినేత చంద్రబాబు వచ్చే దారిలో నిరసన తెలపడానికి మీ ప్రభుత్వం వైస్సార్ పార్టీ నేతలకు, కార్యకర్తలకు పోలీసులు అనుతిచ్చారా అని జీవి ప్రశ్నించారు. భద్రత వున్న మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి భారీ భద్రత కల్పించాలని డీజీపీని కోరారు. నారా చంద్రబాబు నాయుడుపై గతంలో దాడి చేయించిన, వారిని గుర్తించి నేతలు, వారి అనుచరులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా టిడిపి విజయం ఖాయం : బడేటి చంటి



రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా తెలుగుదేశం పార్టీ విజయం ఖాయమని ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి బడేటి చంటి ధీమా వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఏలూరు 22,15 వ డివిజన్ నెహ్రూనగర్ బిట్ 2 ఎన్టీఆర్ విగ్రహం వద్ద నుండి బడేటి చంటి పాదయాత్ర నిర్వహించారు. ప్రతి గడపకు వెళ్లి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వైసిపి ప్రభుత్వం ప్రజలను ఏ విధంగా మోసం చేస్తోందో సమగ్రంగా వివరించారు. ఈ సందర్భంగా బడేటి చంటి మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి ఒక్కరూ చంద్రబాబు సంక్షేమ పాలనను ఆశిస్తున్నారని, దానికోసం ఎంత త్వరగా ఎన్నికలు వస్తాయా అన్న ఆశతో ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ఓటమి భయం పట్టుకుందని బడేటి చంటి ఎద్దేవా చేశారు. ఆయనకు పబ్లిసిటీ పిచ్చ కూడా అధికమైందని, అందుకే ప్రతి ఇంటిపై స్టిక్కర్లు అంటించాలని ప్రాకులాడుతున్నారని ఆయన ధ్వజమెత్తారు. సంక్షేమ పథకాల పేరుతో పది రూపాయలు ఇస్తూ మరోపక్క 100 రూపాయలు వసూలు చేస్తూ అన్ని వర్గాలను జగన్ మోహన్ రెడ్డి దారుణంగా మోసం చేస్తున్నారని ఆయన విమర్శించారు.

## అక్రమ మైనింగ్‌ను బయట పెట్టినందుకే విల్సన్‌పై దాడి : అబ్దుల్ అజీజ్



వైసిపి నేతల అక్రమ మైనింగ్‌ను బయట పెట్టినందుకు టీడీపీ నేత విల్సన్ పై వైసీపీ నేతలు దాడి చేశారని నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్చార్జి అబ్దుల్ అజీజ్ విమర్శించారు. కోవూరు నియోజకవర్గ టిడిపి ఇంఛార్జి పోలంరెడ్డి దినేష్ రెడ్డి ను కొడవలూరు పోలీసులు అరెస్ట్ చేసి, కొడవలూరు పోలీస్ స్టేషన్ కు తరలించారు. విషయం తెలుసుకున్న నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్చార్జి అబ్దుల్ అజీజ్ మాజీ శాసనసభ్యులు పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి తో కలిసి కొడవలూరు పోలీస్ స్టేషన్ కు చేరుకుని దినేష్ రెడ్డి నీ విడిపించుకుని తీసుకుని వచ్చారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ ప్రతి పక్ష నేతలుగా జరుగుతున్న అన్యాయాలను ఆపడమే తమ పని అని తాము ఏమి జగన్ మోహన్ రెడ్డి కింద ఉద్యోగస్తులం కాదని, ప్రజల కోసం పోరాడేవారమని ఆయన అన్నారు. ప్రజలకోసం ఎందాకైనా వెళ్తామని, వెనక్కి తగ్గమని పేర్కొన్నారు. పోలీసుల వైసిపి నేతల చేతిలో ఆటబొమ్మలా మారిపోయారని, విల్సన్ పై దాడి చేసిన వారిని వదిలేసి, వాళ్ళంతట వాళ్ళే కోసుకుని వచ్చిన వారిని అడ్డం పెట్టుకుని కౌంటర్ కేసు పెట్టారని అన్నారు. కౌంటర్ కేసులకు కూడా ఎస్సీ ఎస్టీ లను వెతికి కౌంటర్ కేసు లు పెడతారని, పోలీసులకు దొంగ కేసులు పెట్టడం అలవాటు అయిపోయిందని నూతన ఎస్పీ ను కలిసినప్పుడు తాను లా అండ్ ఆర్డర్ ను గాడిలో పెడతనాని చెప్పారని, రేపు తాము ఎస్పీ కార్యాలయానికి వస్తున్నామని, అది కౌంటర్ కేసా కాదా అనేది తెలుసుకోవాలని అన్నారు. స్థానిక వైసీపీ నేత వీర చలపతి, మీడియా సమావేశాలు పెట్టీ గొంతు కోస్తానని చెపుతున్నారని, అధికారం శాశ్వతం అనుకుని విర్ర వీగుతున్నారని, ప్రజాస్వామ్యం లో గౌరవం ఇచ్చి పుచ్చుకోవాలని ఏది పడితే అది మాట్లాడితే తిరిగి అవే మాటలు వస్తాయని మీరు గొంతు కోస్తు ఉంటే, మేము ఊరికే వదిలేస్తామా అని హెచ్చరించారు. వైసిపి నేతలు మాట్లాడుతున్న మాటలు తమకు చేతకాక కాదని, లా అండ్ ఆర్డర్ సమస్య సృష్టించడం ఇష్టం లేక, ఎస్పీతో మాట్లాడాం అన్నారు. రేపు దినేష్ విల్సన్ ను పరామర్శిస్తారని, ఎవరు ఆపుతారో చూస్తామని అన్నారు..



ఇదేం కర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే టీడీపీ ఇంచార్జీ ముత్తు ముల అశోక్ రెడ్డి ఆదేశానుసారం అర్ధవీడు మండలము పెద్ద కందుకూరు గ్రామంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు కత్తి రమణ, టీడీపి యువ నాయకుడు జమ్ములదిన్నె లోకేశ్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జీ మారెడ్డి రంగారెడ్డి యూనిట్ ఇంఛార్జి చెగిరెడ్డి సుబ్బా రెడ్డి, ఐటీడి వేల్పుల రంగ పవన్ మరియు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబుచేస్తున్న యువగళం పాదయాత్ర లో లోకేష్ బాబు ని కలిసి పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ పాదయాత్రలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నాయకులు సైతం పాల్గొన్నారు.

### ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

చైతన్యరథం

https://www.telugudesam.org/

> మంత్రి అంజాద్ కడపలో ఏం అభివృద్ధి చేశారో చెప్పాలి. టీడీపీ హయాంలోనే పాత బస్టాండ్ బ్రిడ్జిని పూర్తి చేశారు. వైసిపి పరిపాలనలో భూ కబ్జాలు తప్ప అభివృద్ధి శూన్యం
>
> – శ్రీనివాసులురెడ్డి, టీడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు



# జేసీ ప్రభాకరరెడ్డి అరెస్టు.. తాడిపత్రిలో హైటెన్షన్



టీడీపీ నేత, తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే ప్రస్తుత మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకరరెడ్డిని పోలీసులు అరెస్టు చేశారు. పెన్నానదిలో అక్రమ రవాణా తరలింపును నిరసిస్తూ ప్రభాకరరెడ్డి ఆందోళనకు పిలుపునిచ్చారు. ఈ క్రమంలో ఇవేళ పెద్దపప్పూరు మండలం పెన్నానదిలో ఇసుక తరలింపు పరిశీలనకు వెళ్లాలని నిర్ణయించారు. దీంతో ఆయన ఇంటి నుండి బయటకు రాకుండా పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. జేసీ నివాసం వద్దకు మీడియాను పోలీసులు అనుమతించలేదు. జేసీ ప్రభాకరరెడ్డి నివాసం వద్ద భారీగా పోలీసులు మోహరించారు. బారికేడ్లు ఏర్పాటు చేసి టీడీపీ నాయకులు, కార్యకర్తలు రాకుండా అడ్డుకుంటున్నారు. మరోపక్క ముందస్తు చర్యలో భాగంగా పెద్దపప్పూరు మండలంలో టీడీపీ నేతలు, కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు..

# టీడీపీ యాప్‌పై అవగాహన



గుంతకల్లు పట్టణం మహేంద్ర కల్యాణమండపంలో సోమవారం టీడీపీ నాయకులు, కార్యకర్తలకు ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. గుంతకల్లు నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో టీడీపీ యాప్‌పై అవగాహన కల్పించారు. ముఖ్య అతిధులుగా రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి పవన్ గౌడ్, ట్రైనర్ పోతుల నరసింహులు, మన టీడీపీ ట్రైనర్ పెలేగర్ మోహన్ రాజ్, ఐటీడీపి పార్లమెంట్ అధ్యక్షులు పులికొండ యాదవ్, ప్రధాన కార్యదర్శి పర్వతనేని మధు, పోల్ మేనేజ్మెంట్ మహేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జితేంద్ర గౌడ్ మాట్లాడుతూ ఓటర్ వెరిఫికేషన్, హౌస్ మ్యాపింగ్, మన టీడీపీ యాప్ గురించి క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జ్‌లందరూ గమనించి పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు నియోజకవర్గం క్లస్టర్ ఇంచార్జులు, యూనిట్ ఇంచార్జు, బూత్ కన్వీనర్లు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు అందరు పాల్గొన్నారు.

# భక్తులపై పోలీసులు చేయి చేసుకోవడం దారుణం



రాష్ట్రంలో దేవాదాయ శాఖను భ్రష్టు పట్టించారని, సింహాద్రి అప్పన్న నిజరూప దర్శనానికి విచ్చేసిన భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించకుండా దర్శనానికి విచ్చేసిన భక్తులపై పోలీసులు చేయి చేసుకోవడం దారుణమని, దేవాదాయశాఖ మంత్రి తక్షణం రాజీనామా చేయాలని బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ జిల్లా కో ఆర్డినేటర్ జనార్ధన్ డిమాండ్ చేశారు. తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో సోమవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. భక్తులకు సౌకర్యాలు కల్పించలేని అసమర్థ ప్రభుత్వం వైసీపీ అని. సామాన్య భక్తులను వదిలి వివిపిల సేవలలో దేవాదాయ శాఖ అధికారులు తరించడం సిగ్గుచేటన్నారు. అప్పన్న ఆలయానికి రెగ్యులర్ కార్యనిర్వాహనాధికారిని నియమించలేని దౌర్భాగ్యస్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. కనీస సౌకర్యాల కల్పనలో విఫలమైన అధికారులను తక్షణం సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఆలయాల ఆదాయంపై ఉన్న శ్రద్ధ భక్తుల సౌకర్యలపై లేకపోవడం దురదృష్టకరమని విమర్శించారు.

## లోకేష్ పాదయాత్రను జయప్రదం చేయండి: తిక్కారెడ్డి

నియోజకవర్గ పరిధిలోని పెద్దకడబూరు మండల పరిధిలో జరిగే లోకేష్ పాదయాత్రను జయప్రదం చేయాలని మంత్రాలయం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ తిక్కారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. కావున మంత్రాలయం నియోజకవర్గంలోని కోసిగి, కౌతాళం, పెద్దకడబూరు, మంత్రాలయం మండలాల్లోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు, లోకేష్ పాదయాత్రలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. లోకేష్ పాదయాత్ర మంత్రాలయం నియోజకవర్గంలో 25, 26, 27 తారీఖులలో కొనసాగుతుందని. పాదయాత్ర నియోజకవర్గం దాటేవరకు ప్రతి టీడీపీ కార్యకర్త లోకేష్ తో కలిసి అడుగులో అడుగు వేసి జయప్రద చేయాలన్నారు.



## ధర్మవరంలో పేదల ఆకలి తీర్చుతున్న అన్నాక్యాంటీన్

అన్నాక్యాంటీన్ ద్వారా పేదలకు ఉచిత భోజనం సదుపాయం అందిస్తూ టీడీపీ అభిమానులు కార్యకర్తలు పేదల ఆకలి నింపుతున్నారు. ధర్మవరం నియోజకవర్గ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ గారి ఆదేశాలతో తెలుగుదేశం పార్టీ నేతృత్వంలో ప్రతి సోమవారం నిర్వహించే అన్నాక్యాంటీన్‌ను పట్టణంలో సోమవారం ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించారు. పాత అన్నాక్యాంటీన్ వద్ద ఈరోజు మధ్యాహ్నం 12 గంటలకు ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో అన్నాక్యాంటీన్ ద్వారా పేదలకు ఉచిత భోజనం అందజేశారు.



## సోములవారపల్లెలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'

ప్రొద్దుటూరు రూరల్ పరిధిలోని సోములవారపల్లె ఈశ్వర్‌రెడ్డి నగర్ కాలనీలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం నిర్వహించారు. ప్రొద్దుటూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు మండల కన్వీనర్ బోడెల బాబుల్ రెడ్డి, చల్లా రామలింగారెడ్డి, సన్నాఫ్ రెడ్డి నరసింహారెడ్డి బండి నాగ సుబ్బారెడ్డి పుట్టా వెంకటరెడ్డి, బండి సునీల్ రెడ్డి, సాత్విక్, శేషయ్య,టిడిపి నాయకులు కార్యకర్తలు నందమూరి అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## బనగానపల్లెలో ఇంటిగ్రేటెడ్ ట్రైనింగ్ ప్రోగ్రాం

బనగానపల్లె నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే జనార్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటిగ్రేటెడ్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఈ ట్రైనింగ్ ప్రోగ్రామ్‌లో మన టీడీపీ యాప్ మరియు తెలుగుదేశం పార్టీ సామాజిక మాధ్యమాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఐటీడీపి నంద్యాల జిల్లా ట్రైనం నడిపినేని వినయ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్రీయం

చైతన్యరథం

https://www.telugudesam.org/



రాష్ట్రంలో అవినీతి పాలన జరుగుతుంది. ప్రతిదానిలోను దోచుకోవడం మినహా ప్రజలకు ఒరిగింది ఏంలేదు. నవరత్నాల పేరిట ప్రజలకు కుచ్చుటోపీ పెట్టిన ప్రభుత్వం వైసిపియే, నేడు అభివృద్ధి శూన్యమై అరాచకం పెరిగిపోయింది. - నారా లోకేష్, జాతీయ ప్రధాన కార్యదర్శి

## చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయాలి: ప్రత్తిపాటి



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మన ప్రియతమ నాయకులు, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రదాత చంద్రబాబు నాయుడు పర్యటన విజయవంతం చేయాలని, అమరావతి గ్రామంలో జరుగు బహిరంగ సభ నిర్మాణల కార్యక్రమాలు పర్యవేక్షించి, అమరావతి గ్రామంలో బాబు వచ్చు పర్యటనకు వ్యతిరేకంగా, దుర్మార్గంగా, రౌడీల వలే వ్యవహరించి ఫ్లెక్సీలను ఏర్పాటు చేయడం పిరికిపంద చర్యగా ఖండించి అధికార పార్టీ దుర్మార్గాలను తెలుగు తమ్ముళ్లు తరిమి తరిమికొట్టే రోజులు వచ్చాయని మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లరావు విమర్శించారు. పోలీసులు కూడా ప్రేక్షక పాత్ర వహిస్తే వాళ్ల ఉనికి కూడా ప్రశ్నార్థకమయ్యే పరిస్థితులు తలెత్తాయి. జెడ్ ప్లస్ కేటగిరి భద్రతలో ఉన్న చంద్రబాబు నాయుడు ఉద్రిక్త పరిస్థితులు తలెత్తకుండా జాగ్రత్త పడేలా చేయాల్సిన పోలీసులు శాంతిభద్రతలు కాపాడతారా లేకపోతే అధికార పార్టీకి తొత్తులుగా మారతారో చూస్తామన్నారు. తాడేపల్లి నివాసం నుండి జగన్ అవినాష్ రెడ్డి కేసు గురించి ఆలోచిస్తున్నాడే కానీ ఈ రాష్ట్రంలో రైతాంగం పడుతున్న కష్టాల గురించి ఏనాడూ ఆలోచించలేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతాంగానికి దానికి ఇప్పటివరకు పంట నష్టపరిహారం అందక పోగా, రైతుల పేరు చెప్పి అధికారంలోకి వచ్చిన జగన్ రైతులను గాలికి వదిలేశారని ఆరోపించారు.

## కుప్పంలో చంద్రబాబు లక్ష ఓట్ల మెజారిటీ సాధిస్తారు !

- టిడిపి ప్రతినిధి సుధాకర్ రెడ్డి ధీమా



కుప్పం నియోజక వర్గంలో ఈ సారి చంద్రబాబు నాయుడు లక్ష ఓట్ల మెజారిటీతో విజయం సాధిస్తారని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ ఎస్ బి సుధాకర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. డిప్యూటీ సీఎం నారాయణ స్వామి తమ సాక్షి ఛానెల్ స్ట్రెయిట్ టాక్  ఇంటర్వ్యూలో మాట్లాడుతూ చంద్రబాబును ఓడిస్తామని బీరాలు పలకడం హాస్యాస్పదం అన్నారు. జగన్ బొమ్మ పెట్టుకుని గెలిచానని చెప్పుకునే స్వామి, రాష్ట్రంలో 175 ఎమ్మెల్యే, 25 లోక్ సభ స్థానాలకు టిక్కెట్లు ఇచ్చే చంద్రబాబుకు సవాలు విసరడం విడ్డూరం అన్నారు. 1989 నుంచి వరుసగా ఏడు సార్లు కుప్పంలో గెలిచిన చంద్రబాబు ట్రాక్ రికార్డును బద్దలు కొట్టడం బెయిలు నాయకులకు సాధ్యం కాదని ఎద్దేవా చేశారు. ఎనిమిదవ సారి చంద్రబాబును లక్ష ఓట్ల మజారిటీతో గెలిపించాలన్న లక్ష్యంతో ప్రతి కార్యకర్త పని చేస్తున్నారని తెలిపారు. 2024 ఎన్నికల్లో జగన్ పులివెందులలో ఓడిపోవడం ఖాయమని, తరువాత ఆయన, ఆయన పార్టీ  రాష్ట్రంలో కనిపించదని జోస్యం చెప్పారు. రాష్ట్రంలో భారీ మెజారిటీ సాధించి చంద్రబాబు నాలుగవ సారి ముఖ్య మంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు. ఈసారి ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 14 స్థానాలు టిడిపి కైవసం చేసుకుంటుందని చెప్పారు. 1983,1994 ఎన్నికల ఫలితాలు పునరావృతం అవుతాయని స్పష్టం చేశారు. జిల్లా మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, నారాయణస్వామి, రోజా రాజకీయ జీవితాలు ముగిసిపోతాయని చెప్పారు. ఇప్పటికైనా నారాయణ స్వామి స్థాయి, స్థితి మరచి మాట్లాడటం మానుకోవాలని హితవు పలికారు. జగన్ దృష్టిలో పడాలని నోటికి వచ్చినట్టు మాట్లాడితే ప్రజలు నవ్వుతారని చెప్పారు. జిల్లాలో ఉన్న ముగ్గురు మంత్రులు అవినీతి పనులు చేయడం తప్ప సాధించిన అభివృద్ధి ఏదైనా ఉంటే చెప్పాలని నిలదీశారు. జిల్లా నుంచి ప్రతి నిత్యం  కోట్లాది రూపాయల విలువ చేసే ఎర్ర చందనం, గ్రానైట్, ఇసుక  అక్రమంగా పక్క రాష్ట్రాలకు తరలిపోతున్నదని ఆరోపించారు.దీని వెనుక అధికార పార్టీ నేతల హస్తం, అవినీతి అధికారుల అండదండలు ఉన్నాయని సుధాకర్ రెడ్డి విమర్శించారు.

గుంటూరులో అవినాష్ రెడ్డి అరెస్టు చెయ్యాలని డిమండ్ చేస్తూ లాడ్జి సెంటర్లోని అంబేద్కర్ విగ్రహం వద్ద కోవెలమూడి రవీంద్ర నిరసన...! వివేకానంద రెడ్డి హత్య కేసులో సుప్రీంకోర్టులో అవినాష్ రెడ్డి బెయిల్‌కి సంబంధించి తెలంగాణ హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను సుప్రీంకోర్టు కొట్టివేయడం జరిగింది. కావున అవినాష్ రెడ్డిని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ లాడ్జి సెంటర్లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమలు టీడీపీ ఆధ్వర్యంలో నిర్వహించారు.



## మంత్రి ఆదిమూలపు సురేష్‌పై దేశద్రోహం కేసు పెట్టాలి

**రాష్ట్రపతికి, గవర్నర్‌కు పోస్టు కార్డు ద్వారా లేఖలు రాసిన గుంటూరు తెలుగుయువత నేతలు**



యర్రగొండపాలెంలో టీడీపీ అధినేత నారా చంద్రబాబు కాన్వాయ్‌పై జరిగిన రాళ్లదాడి ఘటన రాష్ట్రంలోని శాంతి భద్రతలకు అద్దం పడుతుందని, ఎన్.ఎస్.జీ కామాండోలను రెచ్చగొట్టి దళితులపై కాల్పులు జరిపే కుట్ర తాడేపల్లి  ప్యాలెస్ నుంచే జరిగిందని గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయికృష్ణ ఆరోపించారు. మంత్రి ఆదిమూలపు సురేష్ అతని అనుచరులపై దేశ ద్రోహం కేసు పెట్టాలని, దాడి సమయంలో విధుల్లో ఉన్న పోలీస్ అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం రాష్ట్రపతి, గవర్నర్‌కు పోస్టు కార్డు ద్వారా లేఖలు రాశారు. ఎన్.ఎస్.జీ కామాండోలపై దాడికి పాల్పడిన వైసీపీ నాయకులు, కార్యకర్తలపై వెంటనే చర్య తీసుకోవలన్నారు.





పల్నాడు జిల్లాలోని సత్తెనపల్లి నియోజకవర్గంలోని సత్తెనపల్లి రూరల్ మండలంలో గర్నెపూడి గ్రామంలో నందమూరి తారక రామారావు, నవ్యాంధ్రప్రదేశ్ తొలి శాసనసభాపతి కోడెల శివప్రసాద్‌కి మాజీ మంత్రి, కన్నా లక్ష్మీనారాయణ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సత్తెనపల్లి నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



పల్నాడు జిల్లా సత్తెనపల్లిలో జరగనున్న ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమములలో టీడిపి అధినేత చంద్రబాబు పాల్గొననున్న కార్యక్రమంపై దరిమిలా సత్తెనపల్లి నియోజకవర్గ పార్టీ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో  మాజీ మంత్రులు ఆలపాటి రాజేంద్రప్రసాద్, కన్నా లక్ష్మీనారాయణ, నక్కా ఆనంద్‌బాబు, ప్రత్తిపాటి పుల్లరావు తదితర పార్టీ నేతలు పాల్గొన్నారు.



## అధినేత పర్యటనను విజయవంతం చేయండి

**- టిడిపి శ్రేణులకు మన్నవ మోహన్ కృష్ణ పిలుపు**

ఈనెల 25 నుంచి మూడు రోజుల పాటు ఉమ్మడి గుంటూరు జిల్లాలో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమంలో భాగంగా పర్యటించనున్నారని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మన్నవ మోహనకృష్ణ స్పష్టం చేశారు. అధినేత పర్యటనను విజయవంతం చేయాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో అవినీతి పాలన జరుగుతుందని, ప్రతిదానిలోను దోచుకోవడం మినహా ప్రజలకు ఒరిగిన మేలు ఏం లేదు. రాష్ట్రంలో అభివృద్ధి శూన్యమై అరాచకం పెరిగిపోయిందన్నారు. కల్లబొల్లి మాటలతో అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డి... నవరత్నాల పేరిట ప్రజలకు కుచ్చుటోపీ పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ చదలవాడ అరవిందబాబు తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం




## రాబడి ఉంది అభివృద్ధి ఏది?

రాష్ట్ర ఆర్థిక స్థితి వైసీపీ పాలలో అధోగతికి దిగజారింది. 2019లో జగన్ అధికారం చేపట్టిన నాటి నుంచి పరిస్థితి ఇలాగే ఉన్నా ఏడాది ఈ దుస్థితి పతాక స్థాయికి చేరింది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎంతగా దిగజారి పోయిందంటే ఒట్టిపోయిన ఖజానా నింపేందుకు శాఖలను అడుక్కునే అంతగా అని చెప్పాలి. శాఖలలోని డబ్బంతా ఖజానాకు మళ్ళించాలని వైసిపి సర్కార్ కీలక ఆదేశాలు జారీ చేయడం గమనార్హం. అంతే కాదు ఈలోగా పట్టణాల్లో పన్ను బాదుళ్లను సర్కార్ మొదలుపెట్టింది. ఆస్తి పన్ను మరో 15 శాతం అదనంగా వసూలు చేయడం ప్రారంభించింది. ఇప్పటికే ఆస్తి పన్ను భారంతో ప్రజలు సతమతమవుతున్న ప్రజలు మరొక 15% పెంచడంతో లబోదిబోమంటున్నారు. ఈ పెంపుపై గత ఏడాది నుంచి వివిధ సంఘాలు చేసిన ఆందోళనలు, ఉద్యమాలు జరిగినా వీటిని ప్రభుత్వం ఖతరు చేయకుండా పెంచిన ఆస్తిపన్ను వసూలు చేయడానికి నడుం బిగించింది. సంక్షేమం పేరుతో అభివృద్ధిని మరిచి రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన జగన్ పన్నులు పెంచి రాష్ట్ర ప్రజలను పీక్కోని తింటున్నారు. మరోవైపు చెత్త చెత్త పన్నును తప్పని సరి చేస్తూ ఆస్తిపన్నుతో కలిపి వసూలు చేస్తున్నారు. వాస్తవానికి విజయవాడ గుంటూరు నగరాల ప్రజలు హైదరాబాద్ మహానగర వాసుల కంటే ఎక్కువగా ఆస్తి పన్ను చెల్లిస్తున్నారంటే ఆశ్చర్యం కలుగుతుంది. రాష్ట్రంలో 2004 నుంచి 2019 వరకు ఆస్తి పన్ను ఒక రూపాయి కూడా పెరగలేదు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పట్టణాలతో పాటు విశాఖ మహానగరంలో నివసిస్తున్న ప్రజలపై భారీగా పన్నులు విధించి మోయలేని భారాన్ని ప్రజల నెత్తిన వేశారు. ఎలాగో చెత్త పన్నుతో ప్రజల నడ్డి విరుస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం కొత్తగా తెచ్చిన విలువ ఆధారిత పన్నుల విధానం మన ఒక్క రాష్ట్రంలోనే అమలు చేస్తున్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మెప్పు కోసం, జనాన్ని మరింతగా బాది అధిక ఆదాయాన్ని పొందేందుకు జగన్ సర్కార్ కు అవకాశం అంది వచ్చింది. 2020 సంవత్సరంలో రాష్ట్రవ్యాప్తంగా పట్టణవాసుల నుంచి రూ. 1235 కోట్ల వసూలు చేసిన కార్పొరేషన్లు గత ఏడాది అంటే 2021బి 22 సంవత్సరంలో రూ.1412 కోట్ల వసూలు చేయడం గమనార్హం. ప్రజలపై ఎంతో జాలి, దయ ఉన్నట్టు బిల్డప్ ఇస్తూ గతంలో ఉన్న బకాయిలను నెలాఖరులోపు చెల్లిస్తే వడ్డీ మాఫీ చేస్తామని ప్రభుత్వం మెహర్బానీ చూపించింది. కేంద్ర ప్రభుత్వం కొత్త చట్టం అయితే తెచ్చింది కానీ తప్పనిసరని మాత్రం చెప్పలేదు. స్థానిక సంస్థలు ప్రత్యేక తీర్మానం ద్వారా గతంలోని ఆస్తి పన్ను వసూలు చేసుకోవచ్చని వెసులుబాటు కల్పించింది. దీనితో అన్ని రాష్ట్రాలు పాత ఆస్తి పన్ను విధానాన్ని అమలు చేస్తున్నారు. ఒక ఏపీ మాత్రమే ఇందుకు మినహాయింపుగా ఉంది. ఎడాపెడా అప్పులు చేస్తున్న వైసీపీ సర్కార్ అవకాశం ఉన్న చోటల్లా జనాన్ని బాదేస్తోంది. కేంద్ర చట్టాన్ని జగన్ మాత్రమే తూ.చ.తప్పకుండా అమలు అమలు చేస్తూ ప్రజలను అష్ట కష్టాలు పాలు చేస్తున్నారు. ఈ పన్నుల బాధలతో ప్రజలు విసిగి వేసరిపోయి ఉన్నారు బుద్ధి చెప్పడానికి అవకాశం కోసం ఎదురుచూస్తున్నారు అంతే.

# లాభాల పయనానికి బ్రేక్

విదేశీ మదుపరులు తమ హరి స్థాయిలో విక్రయిస్తారన్న భావన, కార్పొరేటర్ రంగం మిశ్రమ లాభాలు గడిస్తాయన్న అంచనాలు, వర్షాలు కురుస్తాయన్న భయాలు, అమెరికన్ ఫెడరల్ బ్యాంకు తన రాబోయే పాలసీ సమావేశంలో వడ్డీ రేట్లు పెంచుతుందన్న భయాందోళన నేపథ్యంలో మూడు వారాలుగా లాభాల్లో పయనిస్తున్న షేర్ మార్కెట్ల స్పీడ్ కు బ్రేక్ పడింది. గత వారాంతంలో షేర్ మార్కెట్లో ఒక శాతం నష్టాలను చవిచూశాయి. ప్రపంచ వ్యాప్తంగా, దేశీయంగా షేర్ మార్కెట్లలో నెలకొన్న అస్థిరత వాతావరణం భారతీయ ఈక్విటీలను మరింతగా అస్థిరత పరిచాయి. సెన్సెక్స్ 775.94 పాయింట్లు లేదా 1.28 శాతం పడిపోయి 59. 655.06 వద్ద ముగిసింది. అలాగే 204 పాయింట్లు లేదా 1.14 శాతం దిగజారి 17.624 పాయింట్ల వద్ద ముగిశాయి. అయితే విస్తృత పరిధి కలిగిన మార్కెట్లు మంచి ఫలితాలను సాధించాయి. మిడ్ క్యాప్స్. స్మాల్ క్యాప్ సూచీలు 0.5, 0.3 శాతం లాభాలతో ముగిశాయి. ఈ పరిస్థితులను విశ్లేషిస్తే మెట్ క్యాబ్ స్మాల్ క్యాప్ సూచీలు 5.8%. 7.7% పెరిగాయి. మార్చి 28 నుంచి గమనిస్తే విదేశీ మధుపరుల షేర్ల విక్రయం నిరంతరాయంగా కొనసాగింది. గత వారంలో వారు రూ. 4,643. 05 కోట్ల విలువైన షేర్లను విక్రయించారు. ఈ పరిస్థితుల్లో స్వదేశీ మదుపరులు మార్కెట్లకు ఈ పరిస్థితుల్లో దన్నుగా నిలిచారు.వారు రూ. 3,026. 2 7 కోట్ల రూపాయల పెట్టుబడులను మార్కెట్లో పెట్టారు. ఈ నెలలో పరిస్థితినీ చూసుకుంటే విదేశీ మదుపరులు రూ.316.67 కోట్లు విలువైన పెట్టుబడులను షేర్ మార్కెట్లలో పెట్టుబడులుగా పెడితే స్వదేశీ మదుపరులు రూ. 342.32 కోట్లు విలువైన షేర్లను కొనుగోలు చేశారు. షేర్ మార్కెట్లో ఒక శాతం నష్టాలు చవి చూసినప్పటికీ 40 కి మించిన స్మాల్ క్యాప్, మిడ్ క్యాప్సూచీలు రెండింతల లాభాలు ఆర్జించాయి. వడ్డీ రేట్లు పెరిగినప్పటికీ వారు మిడ్ క్యాప్ స్మాల్ క్యాప్స్ సూచీలతో షేర్ మార్కెట్ల ర్యాలీని కొనసాగిస్తారని ఆర్థిక నిపుణులు విశ్లేషిస్తున్నారు. వడ్డీ రేట్లు తగ్గే లార్జ్ క్యాప్ సూచీలలో పెట్టుబడులు పెట్టిన మదుపరులు తమ దృష్టిని స్మాల్ క్యాప్.మిడ్ క్యాప్ ల వైపు మరల్చే అవకాశం ఉందని భావిస్తున్నారు. దివాలా సంస్కరణలు, బ్యాంకింగ్ రంగ క్రమబద్ధీకరణ, విదేశీ పెట్టుబడులకు మార్గదర్శకాలు, భారతీయ మార్కెట్లలో విదేశీ పెట్టుబడులు తరలి వచ్చే విధంగా విధానాలను ప్రభుత్వ రూపకల్పన చేయవచ్చునని ఆశిస్తున్నారు .ఈ నిర్ణయాలతో భారతీయ మార్కెట్లు లాభాల బాటలో పయనించవచ్చునని ఆర్థిక నిపుణులు విశ్లేషిస్తున్నారు. భారతీయ మార్కెట్ల పట్ల ఆకర్షితులు కావడానికి జనాభా పెరుగుదల కారణంగా భావించవచ్చు. ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన దేశం కావడమే కాదు జనాభా నానాటికి పెరుగుతుండడం కూడా విదేశీ మదుపరులను భారతీయ మార్కెట్లో ఆకర్షించడానికి కారణంగా చెప్పుకోవచ్చు. వేరే దేశాల్లో కూడా జనాభా పెరగవచ్చు గాని భారతదేశంలో జనాభా పెరుగుదలకు ఒక విశిష్టత ఉంది. దీనివల్ల మార్కెట్లో డిమాండ్ ఎక్కువగా ఉండే అవకాశాలు ఉన్నాయి. జనాభా తగ్గటం మొదలైతే అది ఒక పట్టాన ఆగదు. అందుకు చైనాను మంచి ఉదాహరణంగా చెప్పుకోవాలి. అంటే భారతదేశంలో ఉన్న ప్రస్తుత పరిస్థితులన్నీ భారతీయ మార్కెట్లో పురోగతికి సూచికగా భావించాలి.



చెరుకూరి కుటుంబరావు

# మార్గదర్శిపై కుట్రపూరితంగా దుష్ప్రచారం: బుచ్చిరామ్ ప్రసాద్

తానో విజిల్ బ్లోయర్ నంటూ ఉండవల్లి అరుణ్ కుమార్ మార్గదర్శి సంస్థపై చేసిన వ్యాఖ్యలు, ఆసంస్థ రూ.1800 కోట్ల నష్టం ఎలా భర్తీచేసుకుంటుందని ఆయన ప్రశ్నించ డం విడ్డూరంగా ఉందని, 2007లో నాటి ప్రభుత్వం చిట్ ఫండ్ యాక్ట్ కింద ఆ సంస్థ ఆస్తులు సీజ్ చేసే ప్రయత్నాలు చేసినప్పుడు, సుప్రీంకోర్టు సంస్థకు అను కూలంగా తీర్పు ఇచ్చిందని ఇబ్బంది పెడితే సంస్థ డబ్బులు ఎలా కడుతుందని న్యాయస్థానం ప్రశ్నించిన విషయాన్ని ఉండవల్లి ఎందుకు విస్మరించారని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుచ్చిరామ్ ప్రసాద్ ప్రశ్నించారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాల యంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుచ్చి రామ్ ప్రసాద్ సోమవారం విలేకరులతో మాట్లాడారు . "2007లో అప్పటిప్రభుత్వం మార్గదర్శిపై సంస్థపై, రామోజీరావుపై దుష్ప్రచారంచేసి, ప్రజల్లో వారిని చులకనచేయాలని చూశాయి. అప్పటిప్రభుత్వానికి, మార్గదర్శిసంస్థకు మధ్య కోర్టులో వాదనలుజరిగితే, న్యాయస్థానం మార్గదర్శిసంస్థ ప్రజలసొమ్ముని దుర్విని యోగం చేయలే దనే అభిప్రాయానికి వచ్చింది. తరువాత మార్గదర్శిసంస్థ రూ.2,600కోట్లను ఎస్క్రో అకౌంట్స్ లో పెట్టి, సుప్రీంకోర్టు ద్వారానే ఖాతాదారులకు అందేలాచేసింది. ఆరోజున ఏ వినియోగదారుడు కూడా తమసొమ్ము తీసుకోవడానికి ముందుకురాలేదు. కానీ మార్గదర్శిసంస్థ చెక్కుల రూపంలో ప్రతి వినియోగదారుడి కి అందాల్సిన సొమ్ముని సక్రమంగా అందించింది. ఖాతాదారులకు అందించాల్సిన సొమ్ముమొత్తంపోగా, ఇప్పుడు మార్గదర్శి ఎస్క్రో అకౌంట్స్ లో కేవలం రూ.5.33కోట్లు మాత్రమేఉన్నాయి. ఎందుకు మార్గదర్శి సంస్థకు వినియోగదారుల్లో అంత గౌరవం, పరపతి ఉన్నాయో కూడా, దానిపై పనిగట్టుకొని దుష్ప్రచారం చేస్తున్నవారు తెలుసు కోవాలి. మార్గదర్శిసంస్థలో ఎవరైనా చిట్ వేస్తే, చిట్ పాడుకోవాలి అనుకున్నప్పుడు వారికి ఇబ్బంది లేకుండా బ్యాంకింగ్ వ్యవస్థకంటే



మిన్నగా పకడ్బందీగా వ్యవహరిస్తారు. ఈవిషయం డిపాజిటర్లకు, ప్రజలకు బాగాతెలుసు. తాను విజిల్ బ్లోయర్నిఅంటున్న ఉండవల్లి అరుణ్ కుమార్ కు అగ్రిగోల్డ్ డిపాజిటర్ల కష్టాలు కనిపించడంలేదా? ఎన్నికలకు ముందు అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేస్తానన్న జగన్మోహన్ రెడ్డిని, అరుణ్ కుమార్ ఎందుకు ప్రశ్నించడు? 4ఏళ్ల నుంచి అగ్రిగోల్డ్ బాధితులు న్యాయం కోసంరోడ్లపై తిరుగుతుంటే, అరుణ్ కుమార్ వారిపక్షాన ఎందుకని ఏనాడూ ఏపీ ప్రభుత్వాన్ని ప్రశ్నించలేదు? మార్గదర్శిసంస్థపై గత పాలకులు వేసిన తప్పుడుకేసులు కోర్టుల్లో వీగిపోయినా, జగన్ ప్రభుత్వం మరలా కావాలనే సుప్రీంకోర్టుని ఆశ్రయించింది.

ప్రజావాణి

చైతన్యరథం

https://www.telugudesam.org/



> జగన్ తన స్వార్థం కోసం దళితుల్ని బలిపశువుల్ని చేస్తూ కోడికత్తి శీను దళిత యువకుడిని నాలుగేళ్ల నుంచి జైల్లో మగ్గుతున్నా పట్టించుకోలేదు? ఉన్నత విద్యావంతుడు, దళిత మంత్రిని చొక్కా విప్పి నడిరోడ్డుపై నిలబెట్టిన ఘనత జగన్‌దే.
>
> - అచ్చెన్నాయుడు, రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు



## కువైట్‌లో ఎన్టీఆర్ శతజయంతి వేడుకల పోస్టర్ అవిష్కరణ

ఎన్నారై టిడిపి కువైట్ కార్యవర్గం 2 ఆధ్వర్యంలో జూన్ రెండవ తారీఖున కువైట్లో భారీగా నిర్వహించ తలపెట్టిన మినీ మహానాడు, అన్న నందమూరి తారక రామారావు, శతజయంతి వేడుకల పోస్టర్‌ను గల్ఫ్ ఎంపవర్మెంటు కో-ఆర్డినేటర్ సుధాకర రావు, అధ్యక్షుడు, మద్దిన ఈశ్వర్ నాయుడు చేతులమీదుగా అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు నందమూరి అభిమానులు పాల్గొన్నారు. ఈ మహానాడు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, మహాసేన రాజేష్ ప్రత్యేకంగా భారతదేశం నుండి వస్తున్నారు.






## యూకేలో మే 28న ఎన్టీఆర్ శతజయంతి వేడుకలు

### యువగళం పాదయాత్ర 1000 కిలోమీటర్లు పూర్తయిన సందర్భంగా లోకేష్‌కు శుభాకాంక్షలు

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 1000 కిలోమీటర్లు పూర్తయిన సందర్భంగా యూకే టీడీపీ ఎన్నారై శ్రేణులు నారా లోకేష్ సంఘీభావం తెలిపారు. నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రతో ఈ అరాచక వైసీపీ పాలన అంతమొవ్వాలని ఆకాంక్షించారు. అలాగే యూకేలో మే 28న విశ్వవిఖ్యాత నటసార్వభౌమ అన్న ఎన్టీఆర్ శతజయంతి వేడుకలు సుమారు 800 మందితో పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎన్నారై టీడీపీ యూకే ప్రెసిడెంట్ వేణు మాధవ్ పోపూరి తెలియజేసారు. యూకేలో ఉన్న వివిధ తెలుగు సంఘాల ప్రతినిధులను ఆహ్వానించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నారై టీడీపీ యూకే వైస్ ప్రెసిడెంట్ చక్రి మొవ్వ, ప్రసన్న నాదెండ్ల, యూకే రీజనల్ కౌన్సిల్ మెంబెర్ జయ్ కుమార్ గుంటుపల్లి, ప్రధాన కార్యదర్శి పాలడుగు శ్రీనివాస్, సలహాదారులు శ్రీకిరణ్ పరుచూరి, శివరాం కూరపాటి, ఆర్గనైజింగ్ కమిటీ సుందర్ రాజు మల్లవరపు, అమర్నాథ్ మన్నే, యూకే టీడీపీ నేతలు నవీన్ జలగడుగు, బాల బోలినేని, లింగ రవితేజ, వివిధ పట్టణాల తెలుగు యువత నాయకులు పాల్గొన్నారు.

## జగన్‌వి స్వార్థ రాజకీయాలు: వంగలపూడి అనిత



జగన్ తన స్వార్థం కోసం దళితుల్ని బలిపశువుల్ని చేస్తున్నారని తెలుగు మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనిత ధ్వజమెత్తారు. ఆమె విలేకరులతో మాట్లాడుతూ జగన్ తన స్వార్థం కోసం దళితుల్ని బలిపశువుల్ని చేస్తున్నారు. కోడికత్తి డ్రామాకు శీను అనే దళిత యువకుడిని వాడుకుని జగన్ రెడ్డి సీఎం పీఠం ఎక్కారు. అతను నాలుగేళ్ల నుంచి జైల్లో మగ్గుతున్నా ముఖ్యమంత్రి కనీసం పట్టించుకోవటం లేదు? ఉన్నత విద్యావంతుడు, దళిత మంత్రిని చొక్కా విప్పి నడిరోడ్డుపై నిలబెట్టిన ఘనత జగన్ రెడ్డిదే. జగన్ లోకేశ్ అనని మాటలు అన్నట్లు చిత్రీకరించి మంత్రి సురేష్‌ని పావుగా వాడుకుని నిరసన పేరుతో చంద్రబాబు నాయుడిపై దాడి చేసేందుకు కుట్ర పన్నారు. యర్రగొండపాలెం కంటే ముందు మార్కాపురంలో చంద్రబాబు పర్యటన జరిగింది. అక్కడ ఎమ్మెల్యే చేత జగన్ చొక్కా ఎందుకు విప్పించలేదు? అతను తన సామాజికవర్గానికి చెందిన వాడనా? మంత్రి ఆదిమూలపు సురేష్ అర్ధనగ్న సురేష్‌గా మారిపోయారు. వివేకా హత్య కేసుపై సురేష్ చేసిన వ్యాఖ్యలకు తాడేపల్లి ప్యాలెస్ పెద్దలు ఆగ్రహంతో రగిలిపోయారు. ఆ మంట చల్లార్చేందుకు జగన్ రెడ్డి దగ్గర మెప్పు పొందేందుకు సురేష్ తాడేపల్లి పెద్దలతో కలిసి చంద్రబాబు నాయుడిపై దాడికి కుట్ర పన్నారు. లోకేశ్ అనని మాటలను అన్నట్లుగా చిత్రకరించి దళితులకు క్షమాపణలు చెప్పాలంటూ తప్పుడు ప్రచారం చేస్తూ నిరసన చేయటం దుర్మార్గం. నిజంగా మంత్రి సురేష్‌కి దళితులపై అంత ప్రేమ ఉంటే వైసీపీ పాలనలో నాలుగేళ్ల నుంచి దళితులపై దాడులు, దౌర్జన్యాలు హత్యలు జరుగుతుంటే ఎందుకు నోరు మెదపలేదు? ఎందుకు చొక్కా విప్పి నిరసన తెలపలేదని ప్రశ్నించారు.

## నెదర్లాండ్స్‌లో ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు




ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మళ్ళీ అభివృద్ధి పథంలోకి రావాలంటే నారా చంద్రబాబు నాయుడు నాయకత్వం లోని తెలుగుదేశం పార్టీ మళ్ళీ 2024 ఎన్నికల్లో అధికారం రావాలి. ఇదే కర్తవ్యంతో మేము అందరం మీకు తోడుగా ఉంటాం. ఇది తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు 73 జన్మదినోత్సవం సందర్భంగా నెదర్లాండ్స్ దేశంలో నివాసం ఉంటున్న ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ బాబు ఆధ్వర్యంలో సాగుతున్న యువగళం పాదయాత్ర 75 రోజుల్లో 1000 కి.మీ పూర్తి చేసుకున్న సందర్భంగా అభినందనలు, మిగిలిన యాత్రను దిగ్విజయంగా సాగాలని తెలిపారు. నెదర్లాండ్స్‌లోని ఎఇందోవెన్ నగరంలో ఇతర నగరాల నుండి వచ్చిన అభిమానులుతో కలిసి కేక్ కట్ చేసి తమ అధినాయకునికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నూతనంగ ఏర్పడిన తెలుగుదేశం పార్టీ ఎగ్జిక్యూటివ్ కమిటీ అధ్యక్షుడు వివేక్ కరియావుల, జనరల్ సెక్రటరీ వెంకట్ కోకా, ట్రెజరర్‌గా తేజా గోయెల్లా, రిజనల్ కౌన్సిల్ రిప్రెసెంటేటివ్ శ్యామ్



పంపానా, సోషల్ మీడియా కోఆర్డినేటర్ మధుకర్ రెడ్డితో పాటు ఇతర అభిమానులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## డిజిటల్ సాంకేతికతను ప్రతి కార్యకర్త అందిపుచ్చుకోవాలి

### - ఐ టీడీపీ ఆధ్వర్యంలో సోమవారం 17 నియోజకవర్గ ప్రతినిధులకు -

### - ఇంటిగ్రేటెడ్ ట్రైనింగ్ కార్యక్రమం -

గ్రామ స్థాయిలోని పార్టీ కార్యకర్తలు, నాయకులు నూతన సాంకేతికతను ఎప్పటికప్పుడు అందిపుచ్చుకోవాలనే ఉద్దేశంతో రాష్ట్ర వ్యాప్తంగా ఐ టీడీపీ ఆధ్వర్యంలో నియోజకవర్గాల వారీగా ఇంటిగ్రేటెడ్ ట్రైనింగ్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. పార్టీ ఆధ్వర్యంలో రూపొందించిన మన టీడీపీ, టెలిగ్రామ్ యాప్‌లోని మై టీడీపీ బాట్, ఆర్.టీ.ఎస్ వంటి యాప్ల పై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని ఈ సందర్భంగా ఐ టీడీపీ సభ్యులు కోరారు. ఇంటిగ్రేటెడ్ ట్రైనింగ్‌లో భాగంగా సోమవారం కురుపం, గాజువాక, చోడవరం, కాకినాడ, భీమవరం, బాపట్ల, కందుకూరు, చిత్తూరు, మదనపల్లి, ప్రొద్దుటూరు, గుంతకల్, హిందూపూర్, బనగానపల్లి, దెందులూరు, మైలవరం, గన్నవరం, పి.గన్నవరం నియోజకవర్గాల ప్రతినిధిలకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.







రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న 2024 కోసం ఎదురుచూడకుండా మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉండటానికి తాను 100 శాతం ఇష్టపడతాను.

– శరద్ పవార్, ఎన్‌సిపి అధ్యక్షుడు

## ఢిల్లీలో ముసుగు వ్యక్తుల కాల్పులు

హిప్నోథెరపిస్ట్ ఫ్లాట్ వెలుపల ముసుగులు ధరించిన ఇద్దరు వ్యక్తులు ఆదివారం కాల్పులు జరిపారు. దీనిపై ఎఫ్‌ఐఆర్ నమోదైంది. బాధితురాలి ఫ్లాట్‌లోని మొదటి అంతస్తులో రెండుసార్లు కాల్పులు జరిపినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. ఇద్దరు వ్యక్తులు కాలినడకన వచ్చి, మొదటి అంతస్తు పైకి వెళ్లినట్లు సీసీ కెమెరాల విశ్లేషణలో తేలింది. ఆగ్నేయ ఢిల్లీలోని సన్‌లైట్ కాలనీలో హిప్నోథెరపిస్ట్ అద్దెకు తీసుకున్న ఫ్లాట్ వెలుపల ఇద్దరు వ్యక్తులు కాల్పులు జరిపినట్లు పోలీసులు తెలిపారు. సోహైల్ సిద్ధిఖీ అనే వ్యక్తి ఇంటి బయట కాల్పులు జరిగినట్లు ఆదివారం ఉదయం 7.30 గంటలకు సమాచారం అందిందని వారు తెలిపారు. బాధితురాలి ఫ్లాట్‌లోని మొదటి అంతస్తులో రెండు షాట్లు, భవనం కింది అంతస్తులో ఉన్న ఇంటి కిటికీపై మూడు షాట్లు కాల్చినట్లు ప్రాథమిక విచారణలో తేలిందని సీనియర్ పోలీసు అధికారి ఒకరు తెలిపారు. గ్రౌండ్ ఫ్లోర్‌లో కూడా మూడు రౌండ్లు కాల్పులు జరిపి రైల్వే అండర్‌పాస్‌ను తీసుకుని భోగల్ మార్కెట్ వైపు పరుగెత్తినట్లు అధికారి తెలిపారు. కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## మహిళతో అసభ్య సంభాషణపై మంత్రి ఖండన

జార్ఖండ్ ఆరోగ్య మంత్రి బన్నా గుప్తా ఒక మహిళతో 'అసభ్యకరమైన' ఫోన్ సంభాషణలో నిమగ్నమైనట్లు చూపుతున్న వీడియో క్లిప్‌ను బిజెపి ఎంపి నిషికాంత్ దూబే సోషల్ మీడియాలో షేర్ చేశారు. వీడియో 'ఫేక్ అండ్ ఎడిట్' అని పేర్కొంటూ, తన ప్రతిష్టను దెబ్బ తీసేందుకు దానిని ప్రసారం చేశారని గుప్తా ఆరోపించారు.. ఇది కుట్రలో భాగమని, పోలీసులకు ఫిర్యాదు చేశామని మంత్రి ఒక ప్రకటనలో తెలిపారు. దీనిపై తాను పోలీసులకు ఫిర్యాదు చేశానని, మరియు తనను ఇరికించడానికి ప్రయత్నించిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటానని ఆయన చెప్పారు.

## కర్ణాటకలో అధికారులపై లోకాయుక్త దాడులు

లోకాయుక్త పోలీసులు పలు ప్రభుత్వ అధికారులపై సోమవారం దాడులు చేసి అక్రమాస్తుల కేసులను నమోదు చేస్తున్నారు. బెంగళూరు, శివమొగ్గ, చిత్రదుర్గ, బీదర్ జిల్లాల్లో దాడులు కొనసాగుతున్నాయని సంబంధిత వర్గాలు తెలిపాయి. బెంగళూరులో యలహంక జోన్, బీబీఎంపీ టౌన్ ప్లానింగ్ అసిస్టెంట్ డైరెక్టర్ గంగాధరయ్యపై దాడులు కొనసాగుతున్నాయి. సోమవారం మధ్యాహ్నానికి కూడా ఈ దాడులు జరుగుతూనే ఉన్నాయి.

# పూంచ్ ఉగ్రదాడి: అదుపులోకి 40 మంది

- కొనసాగుతున్న సెర్చ్ ఆపరేషన్
- బహుళ భద్రతా దళాల చేరిక



పూంచ్ ఉగ్రదాడిలో పాల్గొన్న ఉగ్రవాదుల ఆచూకీ కోసం ప్రస్తుతం జరుగుతున్న భారీ ఆపరేషన్‌లో భాగంగా 40 మందికి పైగా వ్యక్తులను ప్రశ్నించేందుకు అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు సోమవారం తెలిపారు. భాటా ధురియన్-తోటా గాలి, పొరుగు ప్రాంతాల్లో కార్డన్-అండ్-సెర్చ్ ఆపరేషన్ (సీఏఎస్‌ఓ)ని మరింత తీవ్రతరం చేయడానికి అదనపు దళాలను చేర్చారు. బహుళ భద్రతా సంస్థల నిశ్చితార్థంతో ఆపరేషన్ సోమవారం నాలుగో రోజుకు చేరుకోవడంతో మొత్తం బెల్ట్‌ను కార్డన్‌లో ఉంచినట్లు వారు తెలిపారు. జమ్మూ కశ్మీర్‌లోని పూంచ్‌లో గత గురువారం జరిగిన ఉగ్రదాడిలో వారి వాహనం మంటల్లో చిక్కుకోవడంతో ఐదుగురు ఆర్మీ సిబ్బంది మరణించగా, ఆరో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. దర్యాప్తు ప్రకారం, ఆర్మీ జవాన్లను తీసుకెళ్తున్న ట్రక్కుపై దాడి చేయడానికి ముందు ఉగ్రవాదులు భీంబర్ గలీ-పూంచ్ రహదారిలో ఒక కల్వర్టులో దాక్కున్నట్లు అధికారులు తెలిపారు. ఒక స్నైపర్ తన సహచరులు ఎదురుగా బుల్లెట్లు, గ్రెనేడ్లను విసిరే ముందు... ముందు నుండి ఆర్మీ ట్రక్కును లక్ష్యంగా చేసుకున్నాడని చెప్పారు. స్పష్టంగా ప్రతీకారం తీర్చుకోవడానికి దళాలకు సమయం ఇవ్వలేదని పేర్కొన్నారు. ఉగ్రవాదులు సాయుధ కవచంలోకి చొచ్చుకుపోయే స్టీల్ కోర్ బుల్లెట్లను ఉపయోగించారని అధికారులు చెప్పారు. పారిపోయే ముందు ఉగ్రవాదులు సైనికుల ఆయుధాలు, మందుగుండు సామగ్రిని కూడా దొంగిలించార, సాయుధ వాహనంలో 50కి పైగా బుల్లెట్ గుర్తులున్నాయని వారు తెలిపారు. సెర్చ్ ఆపరేషన్ సమయంలో ఈ ప్రాంతంలోని కొన్ని సహజ గుహల రహస్య స్థావరాలను దళాలు చూశాయి. వీటిని గతంలో ఉగ్రవాదులు ఉపయోగించి ఉండవచ్చు. ఉగ్రవాదులు కలిగి ఉన్న ఏవైనా అధునాతన పేలుడు పరికరాల (ఐఈడీలు) కోసం కూడా దళాలు వెతుకుతున్నాయని వారు తెలిపారు. దట్టమైన అటవీ ప్రాంతాల్లో ముఖ్యంగా లోతైన గోర్జెస్, గుహల్లో వారు నక్కి ఉంటారు. పూంచ్‌లో దాడికి గురైన ఆర్మీ ట్రక్ గురువారం సాయంత్రం 7 గంటలకు జరగాల్సిన ఇఫ్తార్ వేడుకల కోసం భింబర్ గలి క్యాంప్ నుంచి సంగియోట్ గ్రామానికి పండ్లు, కూరగాయలు, ఇతర వస్తువులు తీసుకువెళుతున్నట్లు అధికారులు తెలిపారు. హతమైన సైనికులు ఉగ్రవాద వ్యతిరేక కార్యకలాపాల కోసం మోహరించిన రాష్ట్రీయ రైఫిల్స్ విభాగానికి చెందినవారు. ఉగ్రదాడి నేపథ్యంలో వాహనాల రాకపోకలకు బంద్ చేసిన భీంబర్ గలి-పూంచ్ రహదారిని ఆదివారం తిరిగి ట్రాఫిక్ కోసం తెరిచారు. ఈ ఘోరమైన దాడికి పాల్పడిన ఉగ్రవాదులను పట్టుకునేందుకు అవసరమైన చర్యలు కొనసాగుతున్నాయని ఆర్మీ ఉత్తర కమాండర్ లెఫ్టినెంట్ జనరల్ ఉపేంద్ర ద్వివేది ఆదివారం తెలిపారు. నేషనల్ సెక్యూరిటీ గార్డ్ (ఎన్ఎస్‌జి), నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ (ఎన్ఐఏ) సహా వివిధ ఏజెన్సీల నిపుణులు గత రెండు రోజుల్లో దాడి జరిగిన ప్రదేశాన్ని సందర్శించి ఘటనపై విచారణ జరిపారని అధికారులు తెలిపారు. దాడిలో మరణించిన జవాన్ల కుటుంబాలకు సంఘీభావంగా ఆదివారం కిష్త్వార్‌లో వందలాది మంది ప్రజలు క్యాండిల్ లైట్ మార్చ్ నిర్వహించారు.

## చేటు చేస్తే వేటే:శరద్ పవార్

నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీని ఎవరైనా విచ్ఛిన్నం చేయడానికి ప్రయత్నిస్తే కఠినంగా వ్యవహరించాల్సి ఉంటుందని ఎన్‌సిపి అధినేత శరద్ పవార్ తన మేనల్లుడు అజిత్ పవార్ తదుపరి రాజకీయ ఎత్తుగడపై సంచలనం సృష్టించిన నేపథ్యంలో అన్నారు. తాను అధికార భారతీయ జనతా పార్టీ (బిజెపి)తో సఖ్యతగా ఉన్నానన్న పుకార్ల మధ్య, అజిత్ పవార్ శుక్రవారం మాట్లాడుతూ, రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న 2024 కోసం ఎదురుచూడకుండా మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉండటానికి తాను 100 శాతం ఇష్టపడతానని, ఇప్పుడు సీఎం పదవికి ఎన్‌సిపి క్లెయిమ్ చేయవచ్చని అన్నారు. శరద్ పవార్ ఆదివారం మాట్లాడుతూ, 'రేపు ఎవరైనా పార్టీ (ఎన్‌సిపి)ని విచ్ఛిన్నం చేయడానికి ప్రయత్నిస్తే అది వారి వ్యూహం. మేము ఏదైనా స్టాండ్ తీసుకోవాల్సి వస్తే, మేము దానిని గట్టిగా చేయాలి. ఈ రోజు దీని గురించి మాట్లాడటం సరికాదు ఎందుకంటే మేము ఈ (సమస్య) గురించి చర్చించలేదని ఎన్‌సీపీ చీఫ్ వివరించకుండా అన్నారు. ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే సహా శివసేనకు చెందిన 16 మంది ఎమ్మెల్యేలను సుప్రీంకోర్టు అనర్హులుగా ప్రకటిస్తే, అజిత్ పవార్‌ను ఎన్‌సిపి నుంచి వైదొలగేందుకు జరుగుతున్న పుకార్లపై వచ్చిన ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు. మరాఠీ దినపత్రిక 'సామ్నా'లో ఏప్రిల్ 16న తన వీక్లీ కాలమ్‌లో, శివసేన (యుబిటీ) నాయకుడు సంజయ్ రౌత్, శరద్ పవార్ ఉద్ధవ్ ఠాక్రేతో తమ సమావేశంలో ఎవరూ పార్టీ మారడానికి ఇష్టపడరని, అయితే ఆయన (పవార్) కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకున్నారని చెప్పారు. ఎన్‌సిపిని విడిచిపెట్టాలని ఎవరైనా వ్యక్తిగత నిర్ణయం తీసుకుంటే, అది వ్యక్తిగత సమస్యని, కానీ పార్టీగా తాము ఎప్పటికీ బిజెపితో వెళ్లమని పవార్ సీనియర్‌ని ఉటంకిస్తూ రౌత్ చెప్పారు. ముఖ్యంగా, తాను, తనకు విధేయులైన ఎమ్మెల్యేల బృందం బిజెపితో పొత్తు పెట్టుకోవచ్చని ఊహాగానాలను అజిత్ పవార్ ఖండించారు. జీవించి ఉన్నంత వరకు ఎన్‌సిపితో ఉంటానని చెప్పారు.

## గ్రామాలను విస్మరించిన గత పాలకులు :మోదీ

రేవా (ఎంపీ) – గత ప్రభుత్వాలు గ్రామాలను ఓటు బ్యాంకులు కాకపోవడంతో వాటిని విస్మరించాయని ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం అన్నారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా రేవాలో సోమవారం జరిగిన బహిరంగ కార్యక్రమంలో మోదీ ప్రసంగిస్తూ, బీజేపీ నేతృత్వంలోని ప్రభుత్వం పరిస్థితిని మార్చి పంచాయతీలకు భారీ గ్రాంట్లను మంజూరు చేస్తోందని చెప్పారు. చఇంతకుముందు ప్రభుత్వాలు ఓటు బ్యాంకు కానందున గ్రామాల కోసం డబ్బు ఖర్చు చేయడానికి వెనుకాడాయని, అందుకే వాటిని పట్టించుకోలేదని ఆయన విమర్శించారు. చాలా రాజకీయ పార్టీలు గ్రామ ప్రజలను విభజించి తమ పబ్బం గడుపుకుంటున్నాయని మోదీ వ్యాఖ్యానించారు. గ్రామాలకు జరిగిన ఈ అన్యాయాన్ని బీజేపీ అంతం చేసి వారి అభివృద్ధికి మన ఖజానాను తెరిపించిందన్నారు. తమ ప్రభుత్వం జన్ ధన్ పథకం కింద గ్రామాల్లోని 40 కోట్ల మందికి పైగా బ్యాంకు ఖాతాలను తెరిచిందని ప్రధాని చెప్పారు. ఈ సందర్భంగా మధ్యప్రదేశ్‌లో పలు రైల్వే ప్రాజెక్టులకు మోదీ శంకుస్థాపన చేశారు.

## లలిత్ మోదీ బేషరతుగా క్షమాపణ: ధిక్కారణకు స్వస్తి

న్యూఢిల్లీ – సోషల్ మీడియా పోస్ట్‌ల్లో న్యాయవ్యవస్థపై చేసిన వ్యాఖ్యలకు బేషరతుగా క్షమాపణలు చెప్పిన ఐపీఎల్ మాజీ కమిషనర్ లలిత్ మోదీపై సుప్రీంకోర్టు సోమవారం ధిక్కార విచారణను ముగించింది. న్యాయమూర్తులు జస్టిస్ ఎంఆర్ షా, జస్టిస్ సిటీ రవికుమార్‌లతో కూడిన ధర్మాసనం మోదీ దాఖలు చేసిన అఫిడవిట్‌ను పరిగణనలోకి తీసుకుంది, ఇందులో భవిష్యత్తులో తాను "న్యాయస్థానాలు లేదా న్యాయవ్యవస్థ ఘనత లేదా గౌరవానికి" విరుద్ధంగా ఏ పనీ చేయనని మోదీ చెప్పారు. 'మేము బేషరతుగా క్షమాపణలను అంగీకరిస్తున్నాము. భవిష్యత్తులో న్యాయవ్యవస్థ, న్యాయస్థానాల ప్రతిష్టను దెబ్బతీసేలా చేసే అలాంటి ప్రయత్నాలను చాలా తీవ్రంగా పరిగణిస్తామని ప్రతివాది (మోదీ)కి గుర్తు చేస్తున్నా'మని న్యాయస్థానం పేర్కొంది.

చైతన్యరథం
https://www.telugudesam.org/

న్యూజిలాండ్ సమీపంలోని కెర్మాడెక్ దీవులలో 10 కి.మీ లోతులో 7.3 తీవ్రతతో భూకంపం సంభవించింది. యుఎస్ సునామీ హెచ్చరిక వ్యవస్థ సునామీ ముప్పును అంచనా వేసింది. ప్రజలు సముద్రం, నదులు, నదీతీరాలు సహా నీటికి దూరంగా ఉండాలని సివిల్ డిఫెన్స్ తెలిపింది. ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు.

# తవ్వేన కొద్దీ అస్థిపంజరాలు

**పాస్టర్ భూమిలో ఇప్పటికి 39 లభ్యం**

**ఆకలితో మరణిస్తే యేసు కరుణిస్తాడని ఉద్బోధ**



నైరోబి - కెన్యాలోని ఒక పాస్టర్‌కు చెందిన భూమిలో తవ్వనకొద్దీ శవాలు, అస్థిపంజరాలు బయల్పడుతుండడం పోలీసుల్ని, స్థానికుల్ని భయాందోళనలకు గురిచేసింది. కెన్యాలో ఒక పాస్టర్ ఆరాధనా మందిరానికి సంబంధించిన ఇన్వెస్టిగేషన్‌లో 39 మృతదేహాలు బయల్పలడడం అందరినీ విస్తుపరిచింది. దక్షిణ కెన్యాలోని మలిండి తీరప్రాంత నగరానికి సమీపంలో ఉన్న షాకహోలా గ్రామంలో మతపరమైన ఆరాధన బాధితుల మృతదేహాలను ఉంచారు. తీరప్రాంత కెన్యాలోని పాస్టర్‌కు చెందిన భూమిని తవ్వినప్పుడు ఇప్పటివరకు 39 మృతదేహాలు బయటపడ్డాయి. తన అనుచరులకు ఆమరణ నిరాహార దీక్ష చేయమని చెప్పినందుకు పాస్టర్‌ను అరెస్టుచేశారు. మతపరమైన సంబంధాలపై ఏప్రిల్ 14న అరెస్టయిన పాస్టర్ పాల్ మాకెంజీకి చెందిన భూమిలో ఇంకా ఎక్కువ లోతులేని సమాధులు తవ్వాల్సి ఉందని మలిండి సబ్-కౌంటీ పోలీసు చీఫ్ జాన్ కెంబోయ్ తెలిపారు. మొత్తం మరణాల సంఖ్య 43. వారంతా ఆకలితోనే మరణించినట్లుగ భావిస్తున్నారు. ఎందుకంటే గతవారం గుడ్‌న్యూస్ ఇంటర్నేషనల్ చర్చిలో ఇతరులు ఆకలితో ఉన్నారని కనుగొన్న తర్వాత మరో నలుగురు వ్యక్తులు మరణించారు. పాస్టర్ అనుచరుల మరణాలపై దర్యాప్తు కొనసాగుతున్నందున మాకెంజీని ఎక్కువ కాలం తమకు అప్పగించవలసిందిగా పోలీసులు కోర్టును కోరారు. ప్రజల నుంచి వచ్చిన అనేక ఫిర్యాదులతో పోలీసులు మలిండిలోని పాస్టర్ ఆస్తిపై దాడి చేశారు, అక్కడ వారు నలుగురితో సహా 15 మంది నీరసించిన వ్యక్తులను కనుగొన్నారు. యేసును కలిసేందుకు పాస్టర్ సూచనల మేరకు తాము ఆకలితో అలమటిస్తున్నామని అనుచరులు తెలిపారు. మాకెంజీ పొలంలో డజన్ల కొద్దీ లోతులేని సమాధులున్నాయని పోలీసులకు తెలిసింది. దాంతో శుక్రవారం ఆ పొలంలో తవ్వడం ప్రారంభించారు. అక్కడ తవ్వినకొద్దీ శవలు, అస్థిపంజరాలు బయటపడుతుండడంతో పోలీసులు అవాక్కయ్యారు. పోలీసు కస్టడీలో ఉన్న మాకెంజీ గత నాలుగు రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్నారు. పిల్లల మరణాలకు సంబంధించి పాస్టర్‌ను ఇంతకు ముందు 2019, ఈ సంవత్సరం మార్చిలో రెండుసార్లు అరెస్టు చేశారు. ప్రతిసారీ ఆయన బాండ్‌పై విడుదలయ్యారు. రెండు కేసులు ఇప్పటికీ కోర్టులో కొనసాగుతున్నాయి. మతపరమైన సమాజం ఎక్కువగా ఉన్న కెన్యాలో కల్ట్‌లు సర్వసాధారణం.

# 'బఖ్‌ముత్' రక్తపాతం



మాస్కో- రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ ఆదివారం నాడు బఖ్‌ముట్‌లో తమ బలగాలు మరింత భూభాగాన్ని స్వాధీనం చేసుకున్నాయని, వారు నగరంపై పూర్తి నియంత్రణను స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారని ప్రకటించింది. బఖ్ముత్ కోసం యుద్ధం 14 నెలల యుద్ధంలో అత్యంత రక్తపాతంగా మారింది. తూర్పు ఉక్రేనియన్ నగరం ఫిరంగి షెల్లింగ్, పట్టణ పోరాటాల ద్వారా దాదాపు పూర్తిగా నాశనమైంది. బఖ్‌ముత్‌ను స్వాధీనం చేసుకోవడం వల్ల తూర్పు ఉక్రెయిన్‌లో మరిన్ని దాడులకు దిగవచ్చని రష్యా పేర్కొంది. వారు విజయవంతమైతే మాస్కో దళాలు సమీపంలోని క్రామాటోర్స్క్, స్లోవియన్స్క్ పట్టణాల కోసం మరింత యుద్ధాన్ని ఎదుర్కొనే అవకాశం ఉంది. బఖ్‌ముట్‌లోని పశ్చిమ జిల్లాల్లో మరో రెండు బ్లాకులను బలగాలు భద్రపరిచాయని, ఉత్తర, దక్షిణ ప్రాంతాలకు వైమానిక దళాలు బలగాలను అందిస్తున్నాయని రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ ఆదివారం తెలిపింది. నగరంపై దాడికి నాయకత్వం వహిస్తున్న ప్రైవేట్ వాగ్నర్ మిలటరీ దళానికి అధిపతి యవ్జెనీ ప్రిగోజిన్, బఖ్‌ముత్‌లో 80 శాతం తన సైన్యం నియంత్రణలో ఉందని పేర్కొన్నారు. కైవ్ తన బలగాలు ఉపసంహరించుకోవడానికి సిద్ధంగా ఉన్నాదనే వాదనలను పదేపదే ఖండించింది. రాయిటర్స్ యుద్ధభూమి నివేదికలను ధ్రువీకరించలేకపోయింది. ఉక్రెయిన్ దక్షిణ కమాండ్ ప్రతినిధి కూడా మాస్కో సమాచారాన్ని ధ్రువీకరించలేదు

# బైడెన్‌కు ప్రచారకర్త జూలీ రోడ్రిగ్జ్?



వాషింగ్టన్ - అమెరికా అధ్యక్షుడు జో బిడెన్ తన రీఎలక్షన్ ప్రచారాన్ని నిర్వహించడానికి సీనియర్ వైట్ హౌస్ సలహాదారు చావెజ్ రోడ్రిగ్జ్‌ను ఎంపిక చేసుకోవాలని భావిస్తున్నారు. ఈ విషయంపై చర్చలు జరిపిన ఇద్దరు వ్యక్తులు ఆదివారం చెప్పారు. రోడ్రిగ్జ్ అపాయింట్‌మెంట్ ఖరారు కాలేదు. బైడెన్ అధికారికంగా తన ఎన్నికల ప్రచారాన్ని ఇంకా ప్రారంభించనందున ప్రజలు అజ్ఞాత పరిస్థితిపై మాట్లాడారు. రోడ్రిగ్జ్‌ను ఎంపిక చేయాలని బైడెన్ నిర్ణయించుకున్నట్లు సీబీఎస్ న్యూస్ తెలిపింది. దీర్ఘకాలంగా డెమోక్రటిక్ పార్టీ కార్యకర్త అయిన రోడ్రిగ్జ్ మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా వైట్ హౌస్‌లో కూడా పనిచేశారు. ఆమె కార్మిక నాయకుడు సీజర్ చావెజ్, కార్మిక కార్యకర్త హెలెన్ ఫాబెలా చావెజ్ మనవరాలు. కాలిఫోర్నియాలో పెరిగిన ఆమె ప్రచారాలు, పికెట్ లైన్లు, బహిష్కరణలు, కవాతులు, యూనియన్ సమావేశాల్లో చురుకుగా ఉండేది. ఆమె వైట్ హౌస్ ఇంటర్ గవర్నమెంటల్ అఫైర్స్ బైడెన్ డైరెక్టర్‌గా పనిచేసింది. గత జూన్‌లో సీనియర్ సలహాదారు పాత్రను స్వీకరించింది.

## పార్టీలో కాల్పులు... 9మందికి గాయాలు

ఆస్టిన్ - తూర్పు టెక్సాస్ నివాసంలో ఆదివారం తెల్లవారు జామున వంద లాది మంది హాజరైన ప్రాం ఆఫ్టర్ పార్టీ వద్ద తొమ్మిది మంది యువకులు కాల్పులకు గాయపడినట్లు చంపినట్లు స్థానిక అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. జస్పర్ కౌంటీ షెరీఫ్ కార్యాలయం ఒక ప్రకటన ప్రకారం, ఆదివారం అర్ధరాత్రి తర్వాత పార్టీ జరిగిన జాస్పర్ కౌంటీలోని ఒక ప్రైవేట్ నివాసంలో కాల్పులు జరిగాయి. తుపాకీ గాయాలతో తొమ్మిది మంది బాధితులను కనుగొన్నారు. జాస్పర్ కౌంటీ అధికారుల ప్రకారం, గాయాలు ప్రాణాపాయం లేనివిగా భావిస్తున్నారు. జాస్పర్ కౌంటీ షెరీఫ్ కార్యాలయం ప్రకటన ప్రకారం, కాల్పుల సమయంలో దాదాపు 250 మంది వ్యక్తులు ఉన్నారని అంచనా.

## విమానం ఎమర్జెన్సీ ల్యాండింగ్

ఒహియో- అమెరికన్ ఎయిర్‌లైన్స్ ఫ్లైట్ 1958 ఆదివారం ఉదయం 7:45 గంటలకు కొలంబస్‌లోని విమానాశ్రయం నుంచి బయలుదేరి ఫీనిక్స్‌కు బయలుదేరింది. టేకాఫ్ అయిన కొద్దిసేపటికే తాము పెద్దబాతుల గుంపును ఢీకొన్నామని పైలట్ ప్రకటించాడు. ఆ సమయంలో విమానంలోని ప్రయాణికులకు పెద్దశబ్దం వినిపించింది. దాంతో ఇంజన్‌లో మంటలు చెలరేగ డంతో ఓహియోలో ఆదివారం ఉదయం విమానాశ్రయానికి తిరిగి రావాల్సి వచ్చింది. ఈ ఘటనలో ఎలాంటి గాయాలు కాకపోవడంతో విమానం సురక్షితంగా ఒహియో చేరుకుంది.

## సైనిక వ్యయాన్ని పెంచిన ఉక్రెయిన్ యుద్ధం

వాషింగ్టన్ - మూడు దశాబ్దాల క్రితం ప్రచ్ఛన్నయుద్ధం ముగిసినప్పటి నుంచి యూరోప్‌లో రష్యా యుద్ధంలో అత్యధిక వార్షిక వ్యయం పెరగడంతో ప్రపంచ సైనిక వ్యయం గతేడాది రికార్డు స్థాయికి చేరుకుందని ప్రముఖ సంఘర్షణ, ఆయుధాల థింక్ ట్యాంక్ సోమవారం తెలిపింది. ప్రపంచ సైనిక వ్యయం 2022లో 3.7% పెరిగి 2.24 ట్రిలియన్ డాలర్లకు చేరుకుందని స్టాక్‌హోమ్ ఇంటర్నేషనల్ పీస్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (ఎస్ఐపీఆర్ఐ) ఒక ప్రకటనలో తెలిపింది.

చైతన్యరథం
https://www.telugudesam.org/

చిన్న పిల్లలకు తరచుగా విరోచనాలు వేధిస్తూ ఉంటాయి. పిల్లలకి మజ్జిగలో చిటికెడు మెంతులు వేసి, ఒక పావు గంట పక్కన పెట్టి ఆ మజ్జిగను తాగిస్తూ ఉంటే విరేచనాలు తగ్గుతాయి. ఇలా రోజుకి 3 సార్లు చేస్తూ ఉండాలి.



# వేసవితాపం తీర్చే తాటి ముంజలు



భానుడు భగభగమంటున్నాడు. తన ప్రతాపాన్ని చూపుతూ చెమటలు కక్కిస్తున్నాడు. ఈ క్రమంలో ఎండవేడిమి నుంచి ప్రజలు ఉపశమనం పొందేందుకు పలుదారులు వెతుక్కుంటున్నారు. ఉక్కపోతను తట్టుకునేందుకు, శరీరం డీహైడ్రేషన్ కాకుండా ఉండేందుకు తాటిముంజలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. దాదాపు మూడు నెలలపా టు లభించే ఈ ఫలాలతో ఎన్నో ప్రయోజనాలున్నాయి. అన్ని వయస్సుల వారు తినొచ్చు. విటమిన్-బి, బి 12, ఐరన్, కాల్షియం వంటివి ఇందులో పుష్కలంగా ఉన్నాయి. బరువు తగ్గేందుకు ఇవి ఎంతో ఉపయోగపడుతాయి. వీటిలో అధిక శాతం నీరు ఉండడంవల్ల ఈ ఫలాలను తింటే పొట్టలో నిండుగా నీరు ఉన్న అనుభూతి కలుగుతుంది. జూస్‌లా చేసి తీసుకుంటే మలబద్ధకాన్ని నివారించొచ్చు. అలసట, వికారం వంటి సమస్యలు తగ్గుతాయి. గర్భిణులు, లివర్ సమస్యలు ఉన్న వారు వీటిని తరుచుగా తీసుకోవాలి. తాటిముంజలను గుజ్జులా చేసి.. అందులో కొద్దిగా పాలపొడి కలిపి.. మొహానికి పూసుకున్న కొద్దిసేపటి తరువాత కడిగితే చర్మవ్యాధులు తగ్గుతాయి. చర్మం కాంతివంతంగా మారుతుంది. కల్తీ లేని తాటి ముంజలను తినడం వల్ల శరీరంలో చక్కె ర, ఖనిజాల ప్రమాణాలను సమతుల్యం చేస్తా యి. వేసవిలో మాత్రమే దొరికే తాటి ముంజలకు మస్తు గిరాకీ ఉంటున్నది. గ్రామాలో విరివిగా లభించే ఈ పండ్లు ఇప్పుడు పట్టణాల్లో కూడా దొరుకుతున్నాయి.

## ఆరోగ్య చిట్కాలు

1 తాటి ముంజల్లో ఉండే పోషకాలు జీర్ణ సంబంధిత సమస్యను తగ్గిస్తాయి. గ్యాస్, ఎసిడిటీ, కడుపు ఉబ్బరంగా ఉండే ఉదర సంబంధిత సమస్యలు చాలా వరకు తగ్గిపోతాయి.



2 అత్యధిక వేడి కారణంగా తలనొప్పి వస్తే గోరువెచ్చని నీటిలో అల్లం, నిమ్మకాయ రసంతోబాటు కాసింత ఉప్పును కలిపి త్రాగితే ఉపశమనం కలుగుతుంది.



3 తాటి ముంజల్ని గుజ్జుగా చేసి ముఖానికి పైపూతలా వేసుకుంటే చర్మం ప్రకాశవంతంగా మారుతుంది. ఇది చర్మానికి కావల్సినంత తేమను అందించి వేసవి కాలంలో వచ్చే చెమటకాయల్ని నివారిస్తుంది. అలాగే ఎండ వేడిమి వల్ల ముఖంపై ఏర్పడే మచ్చలను తగ్గిస్తుంది.

# తాటి ముంజలతో ఈజీగా బరువు తగ్గేయండి!



తాటి ముంజలను ఐస్ యాపిల్ అని కూడా పిలుస్తారు. తాటి ముంజలలో నీటి శాతం అధికంగా ఉంటుంది. వేసవి కాలంలో వీటిని తీసుకుంటే శరీరానికి చల్లదనం లభిస్తుంది. ఇందులో ప్రోటీన్స్, విటమిన్ సి, ఐరన్, పొటాషియం, కాల్షియం, ఫైబర్, ఫాస్పరస్, కార్బోహైడ్రేట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరానికి కావలసిన శక్తిని అందించి ఎనర్జీ బూస్టర్ గా సహాయపడుతాయి. వడదెబ్బ నుంచి కాపాడుతాయి: తాటి ముంజలను తీసుకుంటే దప్పిక, నోరు ఎండిపోయినట్లు ఉండే సమస్యలను తగ్గించడంతో పాటు డీహైడ్రేషన్ బారినపడకుండా శరీరాన్ని కాపాడుతుంది. ఇది శరీరాన్ని చల్లబరిచి తీవ్రమైన ఎండ కారణంగా కలిగే వడదెబ్బ నుండి కాపాడుతాయి. చర్మ సమస్యలను తగ్గిస్తుంది: వేసవి కాలంలో ఎండ తీవ్రత అధికంగా ఉండటంతో చర్మం పొడిబారడం, నల్లబడటం, చర్మంపై చెమట పొక్కులు వంటి సమస్యలు ఏర్పడతాయి. అలాంటప్పుడు తాటి ముంజలు తీసుకుంటే చర్మ సమస్యలను దూరం చేసి చర్మానికి కావాల్సిన తేమను అందిస్తాయి. బరువును తగ్గిస్తుంది: తాటి ముంజలు జీరో ఫ్యాట్ (%వతీశీ టఫ్%) ను కలిగి ఉంటాయి. అలాగే శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. దీంతో బరువు తగ్గుతారు. కనుక బరువు తగ్గాలనుకునేవారు ఎటువంటి భయం లేకుండా వీటిని డైట్ లో తీసుకోవచ్చు. రోగనిరోధక శక్తిని పెంచుతుంది: అధిక ఎండ కారణంగా శరీరం శక్తిని కోల్పోతుంది. తాటి ముంజలను తీసుకుంటే ఇందులో ఉండే ఔషధ గుణాలు శరీరానికి కావలసిన పోషకాలను, ఖనిజాలను అందించి ఎనర్జీ బూస్టర్ గా సహాయపడుతుంది. శరీర రోగనిరోధక శక్తిని పెంచుతుంది. క్యాన్సర్ ను నివారిస్తుంది: క్యాన్సర్ విరుగుడుగా కూడా తాటిముంజలు సహాయపడతాయి. ఇందులో ఉండే పోషకాలు శరీరంలోని క్యాన్సర్ కణాల వ్యాప్తిని అడ్డుకుని వివిధ రకాల క్యాన్సర్లను అడ్డుకుంటాయి. కనుక తాటి ముంజలను తీసుకోవడం ఆరోగ్యానికి మంచిది. ఎముకలకు బలాన్ని ఇస్తుంది: తాటి ముంజలలో క్యాల్షియం పుష్కలంగా ఉంటుంది. ఇది ఎముకలకు కావలసిన పోషకాలను అందించి ఎముకలకు బలాన్ని ఇస్తుంది. దీంతో ఎముకలు దృఢంగా మారుతాయి. అలాగే మోకాళ్ళ నొప్పులు, కీళ్లనొప్పులు వంటి సమస్యలు కూడా తగ్గుతాయి. అంతేకాకుండా తాటి ముంజలను తీసుకుంటే బీపీ అదుపులో ఉండటంతో పాటు గుండె ఆరోగ్యంగా ఉంటుంది. అలాగే మధుమేహాన్ని కూడా తగ్గిస్తుంది.



# చిత్రం

చైతన్యరథం
https://www.telugudesam.org/



శ్రియ సరన్ 'భోళా శంకర్' చిత్రంలో మెగాస్టార్ చిరంజీవి సరసన ఓ ప్రత్యేక గీతంలో ఆడిపాడనున్నట్లు తెలిసింది. ఇరవై ఏండ్ల క్రితం వచ్చిన 'ఠాగూర్' చిత్రంలో చిరంజీవి సరసన నటించింది శ్రియ. ఈ పాట కోసం భారీ పారితోషికాన్ని డిమాండ్ చేసిందని అంటున్నారు.



3

దర్శకుడు సుకుమార్ 'పుష్ప-3' (ది రూల్ బిగిన్స్) పేరుతో మూడో భాగానికి కూడా స్క్రిప్ట్ సిద్ధం చేస్తున్నారని వార్తలు వినిపిస్తున్నాయి.



## వారిది ఏమాత్రం కల్మషం లేని ప్రేమ..

సినీరంగంలో ఎంత ఎత్తుకు ఎదిగినా తన మధ్యతరగతి మూలాలను ఎప్పటికీ మర్చిపోనని చెప్పింది బాలీవుడ్ అగ్ర కథానాయికల్లో ఒకరైన కృతిసనన్. ఇటీవల ఓ టాక్‌షోలో పాల్గొన్న కృతిసనన్ మాట్లాడుతూ 'ప్రతి రోజు నేను నా ఢిల్లీ మిత్రబృందంతో మాట్లాడుతుంటాను. నా జయాపజయాలతో సంబంధం లేకుండా వాళ్లు నన్ను ఇష్టపడతారు. నిజంగా వారిది ఏమాత్రం కల్మషం లేని ప్రేమ. అలాంటి గొప్ప స్నేహబృందం, సంప్రదాయ విలువల్ని పాటించే కుటుంబ నేపథ్యం ఉంది కాబట్టే ఇండస్ట్రీకి వచ్చి ఇన్నేళ్లయినా నా స్వభావంలో ఎలాంటి మార్పు రాలేదు. మనం పుట్టిన ప్రాంతాన్ని, చిన్ననాటి స్నేహితులను ఇష్టపడే వారు జీవితంలో ఎప్పుడూ సంతోషంగా ఉంటారు' అని తెలిపింది. 'వన్-నేనొక్కడినే' చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు సుపరిచితురాలైన ఈ భామ బాలీవుడ్‌లో అగ్ర నాయికగా రాణిస్తున్నది. ప్రస్తుతం ప్రభాస్ సరసన 'ఆదిపురుష్' చిత్రంలో సీత పాత్రను పోషిస్తున్నది.



## విషమంగా శరత్ బాబు ఆరోగ్యం

ప్రముఖ నటుడు శరత్ బాబు (71) ఆరోగ్యం విషమంగా మారింది. అనారోగ్య సమస్యలతో గత గురువారం ఆయన హైదరాబాద్‌లోని ఏఐజీ ఆస్పత్రిలో చేరారు. ఐసీయూలో శరత్ బాబుకు చికిత్స అందిస్తున్నారు. ఆయన శరీరంలోని కిడ్నీ, ఊపిరితిత్తులు, కాలేయం వంటి పలు అవయవాలు దెబ్బతిన్నట్లు వైద్యులు చెబుతున్నారు.ప్రస్తుతం శరత్ బాబు వెంటిలేటర్ ద్వారా వైద్య సహాయం పొందుతున్నారు. దక్షిణాది సినీ పరిశ్రమల్లో ఐదు దశాబ్దాలుగా ఆయన నట ప్రయాణం సాగిస్తున్నారు. పలు విజయవంతమైన చిత్రాల్లో వైవిధ్యమైన పాత్రల్లో నటించి నటుడిగా గుర్తింపు పొందారు శరత్ బాబు.

# క్రీడలు

ఇండియన్ ప్రీమియర్ లీగ్ మే 28 వరకు జరగనుంది.



## మళ్లీ రోడ్డెక్కిన రెజ్లింగ్ క్రీడాకారులు

రెజ్లింగ్ క్రీడాకారులు మళ్లీ రోడ్డెక్కారు. భారత రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ శరణ్‌సింగ్‌పై వచ్చిన లైంగిక వేధింపుల ఆరోపణలపై దర్యాప్తు వివరాల్ని వెంటనే బయట పెట్టాలని డిమాండ్ చేస్తూ నిరసన దీక్ష కొనసాగిస్తున్నారు. ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద బజ్‌రంగ్ పునియా, సాక్షి మలిక్, వినేశ్ ఫొగాట్ సహా అగ్రశ్రేణి రెజ్లర్లు ఆదివారం ధర్నా చేపట్టిన విషయం తెలిసిందే. రాత్రంతా దీక్షా శిబిరంలోనే ఉన్న క్రీడాకారులు.. సోమవారం ఉదయం కూడా నిరసన కొనసాగిస్తున్నారు. బ్రిజ్‌భూషణ్‌పై పోలీసులు కేసు నమోదు చేసేంత వరకు తమ ఆందోళన విరమించబోమని కరాఖండీగా చెబుతున్నారు.

### ఐపీఎల్‌లో నేటి మ్యాచ్‌లు

హైదరాబాద్ x ఢిల్లీ
హైదరాబాద్- రా.7.30

# తుది పోరు అక్కడే!

## ప్లేఆఫ్స్, ఫైనల్‌కు వేదికలను ప్రకటించిన బీసీసీఐ




గత నెల 31న అహ్మదాబాద్ వేదికగా మొదలైన ఇండియన్ ప్రీమియర్ లీగ్ -2023 ఎడిషన్ క్రమక్రమంగా ఆసక్తిని రేకెత్తిస్తున్నది. మూడు వారాలుగా క్రికెట్ అభిమానులను అలరిస్తున్న ఈ క్యాష్ రిచ్ లీగ్‌లో బీసీసీఐ తాజాగా ప్లేఆఫ్స్, ఫైనల్ జరిగే వేదికలను ప్రకటించింది. ప్లేఆఫ్స్‌లో భాగంగా క్వాలిఫయర్ - 1, ఎలిమినేటర్ చెన్నైలో జరుగనుండగా క్వాలిఫయర్ - 2, ఫైనల్ అహ్మదాబాద్ వేదికగా నిర్వహించేందుకు బీసీసీఐ సిద్ధమైంది. 2022లో కూడా ఫైనల్ (గుజరాత్ - రాజస్థాన్) అహ్మదాబాద్‌లోనే ముగియడం గమనార్హం. మార్చి 31న మొదలైన ఈ సీజన్ లో లీగ్ దశ మ్యాచ్‌లు మే 21 వరకు జరుగనున్నాయి. మే 21న ముంబై - హైదరాబాద్, బెంగళూరు - గుజరాత్ తో ముగిసే మ్యాచ్‌లతో లీగ్ దశకు తెరపడుతుంది. అప్పటికి ఐపీఎల్ - 16 పాయింట్ల పట్టికలో టాప్ - 4 టీమ్స్ ప్లేఆఫ్స్ ఆడతాయి.

ప్లేఆఫ్స్, ఫైనల్ షెడ్యూల్, వేదికలు..

మే 23న తొలి క్వాలిఫయర్ జరుగనుంది. టేబుల్ టాపర్స్ 1, 2వ స్థానాల్లో ఉన్న జట్లు చెన్నైలో మ్యాచ్ ఆడతాయి. మే 24న చెన్నైలోనే ఎలిమినేటర్ మ్యాచ్ జరుగుతుంది. 3, 4 వ స్థానాల్లో ఉన్న టీమ్స్ ఎలిమినేటర్ ఆడతాయి. మే 26న అహ్మదాబాద్ లోని నరేంద్రమోడీ స్టేడియంలో క్వాలిఫయర్ -2 జరుగుతుంది. ఎలిమినేటర్ విజేత, క్వాలిఫయర్ -1లో ఓడిన జట్టు ఈ మ్యాచ్ లో తలపడతాయి. మే 28న క్వాలిఫయర్ - 1, 2 లలో విజేతగా నిలిచిన జట్లు అహ్మదాబాద్‌లోనే ఫైనల్స్ ఆడతాయి.